


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 175 | బుధవారం 6 - 8 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 175 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 6 WEDNESDAY AUGUST 2025 PAGES : 8 Rs :2-00

## పీ-4.. మార్గదర్శుల పేరుతో ఎవరినీ బలవంతం చేయొద్దు: సీఎం చంద్రబాబు



అమరావతి: పేదరిక నిర్మూలనకు రాష్ట్రంలో చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమని చెప్పారు.సచివాలయంలో పీ-4 కార్యక్రమంపై మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీ-4 కార్యక్రమాన్ని ఈ నెల 19 నుంచి అమలు చేయాలని నిర్ణయించినట్లు సీఎం తెలిపారు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదన్నారు."మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. బంగారు కుటుంబాలకు కావాల్సింది భావోద్వేగాలతో కూడిన బంధం, చేయూత మాత్రమే. సీఎస్ఆర్ నిధులతో బిల్ గేట్స్‌తో పాటు వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవడటమే లక్ష్యంగా పీ-4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం. బంగారు కుటుంబాలను ఆదుకోవడంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతుంది. ఎక్కడా ఎవరినీ బలవంతం చేయొద్దు.

**అలాంటి వారిని గుర్తించాలి**

మంచి కార్యక్రమాలు అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తారు. ప్రజల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. కొందరికి ఆర్థిక వనరులున్నా పేదల్ని ఆదుకోవడానికి మనసు రాదు. కొందరికి మనసు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. అలాంటి వారిని గుర్తించాలి. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే.. రేపు మార్గదర్శి అవ్వొచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు పీ-4 ద్వారా అదనపు సాయం అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనలు రేకెత్తించాలి.

**11 ప్రశ్నలు.. ఏఐతో విశ్లేషణ**

ఇప్పటి వరకు 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తయింది. 1,03,938 మందిని మార్గదర్శులుగా గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10లక్షల కుటుంబాలకు ఉన్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం మంది తమ చిన్న చిన్న వ్యాపారాలను మరింత పెంచుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడంతోపాటు గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు కొందరు ముందుకొస్తున్నారు. నేను 250 కుటుంబాలను దత్తత తీసుకోవడంతోపాటు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం"అని సీఎం చంద్రబాబు తెలిపారు.

## గ్యాస్ రాయితీ జమ కాకపోతే అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి: మంత్రి నాదెండ్ల



విశాఖపట్నం: పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నెలలో 15 రోజుల పాటు రేషన్ సరకులు అందజేస్తున్నామని చెప్పారు.65 ఏళ్లు దాటిన వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30 వరకు ఇంటివద్దే అందిస్తున్నామని వివరించారు. విశాఖపట్నం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సులో మంత్రి మాట్లాడారు."ప్రజలకు మరింత మెరుగ్గా రేషన్ సరకులు అందజేసేందుకు సుమారు రూ.200 కోట్ల భారం పడినా ముందుకు వెళ్లాం. దీపం పథకం ద్వారా ఫేజ్-1లో కోటి మందికి ఫేజ్-2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించాం. ఫేజ్-3లో సాంకేతిక సమస్యలను అధిగమించి అర్హులందరికీ పథక ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటాం. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశాం. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలుంటాయి.లబ్ధిదారులకు గ్యాస్ రాయితీ జమ కాకపోతే అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. కాలయాపన చేయకుండా సమస్యను పరిష్కరించాలి. ఆగస్ట్ 25 నుంచి స్మార్ట్ రేషన్‌కార్డులు అందజేస్తాం. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెంచాం.. చట్టంలోనూ మార్పులు తీసుకొచ్చాం. లీగల్ మెట్రాలజీ శాఖ కార్యకలాపాలను పెంచాం. గత సీజన్‌లో రైతుల నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం సేకరించి రూ.12వేల కోట్లు చెల్లించాం. ఏఐ సహాయంతో పౌర సరఫరాల శాఖలో డేటా అనాలసిస్ చేస్తున్నాం.. సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నాం. ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో పనిచేయాలి" అని నాదెండ్ల మనోహర్ అన్నారు.

## రాష్ట్రపతి పాలనకు మళ్లీ గ్రీన్ సిగ్నల్..

### మణిపూర్‌లో మరో ఆరు నెలలు పొడిగింపు !




న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్ వ్యవహారం మరోసారి హాట్ టాపిక్ గా మారింది. ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించనున్నారు. ఈ మేరకు ఈరోజు ( ఆగస్టు 5, 2025 ) రాజ్యసభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అందుకు గాను సభ ఆమోదం తెలిపింది.ఇప్పటికే జూలై 30న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్. బిరేన్ సింగ్ ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తరువాత రాష్ట్రంలోని ఉద్రిక్తతలు మరింత భీకరంగా మారాయి. ఈ క్రమంలోనే రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 ప్రకారం, ఫిబ్రవరి 13న రాష్ట్రపతి పాలన అమలులోకి వచ్చింది.దాంతో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గెజిట్ ప్రకటన ప్రకారం.. మణిపూర్ శాసనసభ అధికారాలు పార్లమెంటుకు బదిలీ అయ్యాయి. గవర్నర్ అధికారాలను రాష్ట్రపతి ఉపయోగిస్తారు. అంటే గవర్నర్ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో పనిచేస్తారు. ఇది పార్లమెంటరీ ఆమోదానికి లోబడి ఆరు నెలలపాటు అమల్లో ఉంటుంది. ఆ తరువాత పరిస్థితిని బట్టి పొడిగించవచ్చని స్పష్టం చేశారుమణిపూర్‌లో మెజారిటీ మెయిటీ కమ్యూనిటీ మరియు మైనారిటీ కుకి-జోమి తెగల మధ్య భిన్నాభిప్రాయాలు తీవ్ర ఘర్షణలకు దారితీశాయి. ఆదివాసీ హోదా, భూమి హక్కులు, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ వంటి అంశాలు వాదనలకు కారణమయ్యాయి. దీంతో హింస, దాడులు, అస్థిరతలు మొదలవ్వగా.. ప్రభుత్వం దానిని అరికట్టడంలో విఫలమైంది. ఆ కారణంగా వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. 60,000 మందికి పైగా నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వ సేవలు రద్దయ్యాయి. విద్య, ఆరోగ్యం, కమ్యూనికేషన్ రంగాలు పాడయ్యాయి. ఇంటర్నెట్ సేవలు నిలిపివేయడంతో ప్రజల జీవన ప్రమాణాలు భారీగా దెబ్బతిన్నాయి.రాష్ట్రంలో పరిస్థితులు మెరుగైన తర్వాత కొత్త అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. మణిపూర్ ప్రజలకు మళ్లీ ప్రజాస్వామ్య పాలన అందించాలంటే, రాజకీయ పునర్నిర్మాణం, సమగ్ర శాంతి చర్చలు అవసరమని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మద్యం కుంభకోణంలో బయటపడింది కొంతే..: మంత్రి అనగాని





అమరావతి: మద్యం కుంభకోణంలో వైకాపా నేతలు అడ్డంగా దొరికిపోయారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆధారాలతో సహా నిందితులను సిట్ అరెస్టు చేసిందని చెప్పారు."మద్యం కుంభకోణంలో డబ్బులు ఎలా చేతులు మారాయనేది ముఖ్యం. కానీ.. వైకాపా నేతలు ఏవేవో ఫొటోలు చూపించి తెదేపాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాజకీయ నాయకులు, సెలెబ్రిటీలతో చాలామంది ఫొటోలు దిగుతుంటారు.మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులు లేకుండా చేసి అక్రమాలకు పాల్పడ్డారు. ఇప్పుడు బయటపడింది కొంతే.. ఇంకా చాలా విషయాలు బయటకు వస్తాయి. కూటమి ప్రభుత్వ మద్యం విధానంపై జగన్ విమర్శలు అర్థ రహితం.వైకాపా మాదిరిగా నాసిరకం మద్యం మేము అమ్మడం లేదు. అమరావతిపై జగన్ మొదటి నుంచి విద్వేషంతోనే ఉన్నారు. ఇప్పుడు కూడా అదే విధంగా మాట్లాడుతున్నారు. గుంటూరు, విజయవాడ ప్రజలు త్వరలోనే జగన్‌కు తగిన బుద్ధి చెబుతారు" అని మంత్రి అన్నారు.

## ఎవరెన్ని కుట్రలు చేసినా... మూడేళ్లలో రాజధాని తొలిదశ నిర్మాణం పూర్తి చేస్తాం: నారాయణ

అమరావతి: అమరావతిలో పనులు జరగట్లేదని అసత్యప్రచారం చేసే వాళ్లు .. వచ్చి కళ్లతో చూడాలని పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ సూచించారు. రాజధాని అమరావతిలో వివిధ కాలువల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.వర్షాల కారణంగా ఇటీవల పనులకు ఆటంక మేర్పడిందని వెల్లడించారు. ఎవరెన్ని కుట్రలు పన్ని, ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం తొలిదశ పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. సింగపూర్‌లో ఉన్న అత్యున్నత నిర్మాణ ప్రమాణాలు ఇక్కడ అమలు చేస్తామని వెల్లడించారు. రివర్ ఫ్రంట్ సుందరీకరణపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. రాజధాని రైతుల సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

## ఏపీ బలంగా పుంజుకుంటోంది...

## ఈ వసూళ్లే నిదర్శనం: మంత్రి నారా లోకేశ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటోందని, దీనికి నిదర్శనంగా జూలై నెలలో జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డు సృష్టించాయని రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలను వెల్లడించారు.రాష్ట్రంలో 2017లో జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ ఎన్నడూ లేనంతగా 2025 జూలై నెలలో రూ.3,803 కోట్లు వసూలైనట్లు లోకేశ్ పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 14 శాతం అధికమని ఆయన వివరించారు. ఈ వృద్ధి రేటు దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యధికమని, దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో మూడో స్థానంలో నిలిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్ మళ్లీ పుంజుకుంది, ఇది ఆరంభం మాత్రమే" అని ఆయన తన ఎక్స్ ఖాతాలో వ్యాఖ్యానించారు.ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కీలక అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా విజయవాడలో బుధవారం 'ఎంపవరింగ్ ఇండియాస్ గ్రీన్ ఫ్యూచర్' పేరుతో గ్రీన్ స్కిల్లింగ్ సదస్సును నిర్వహించనుంది. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ కార్యక్రమంగా దీన్ని అభివర్ణిస్తున్నారు.ఈ సదస్సు ద్వారా సౌర, పవన విద్యుత్ తయారీ, నిర్వహణ వంటి రంగాల్లో వేలాది మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నారు. స్వనీతి ఇనిషియేటివ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సులో మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు 250 మందికి పైగా పారిశ్రామికవేత్తలు, ఇతర ప్రముఖులు పాల్గొననున్నారు.

## హేయం, పరువుతో ఆడుకోవడమే..!

### అరెస్టుపై జగన్ కీలక వ్యాఖ్యలు..!



అమరావతి: ఏపీలో ఇప్పుడు ఎక్కడ చూసినా మద్యం స్కాంపై తీవ్ర చర్చ జరుగుతోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిందని చెప్తున్న మద్యం స్కాంపై సిట్ దర్యాప్తు జరుపుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే పలువురు కీలక నిందితుల్ని అరెస్టులు కూడా చేసింది. ఇదే స్కాంలో జగన్ ను కూడా అరెస్టు చేస్తారని ప్రభుత్వం సంకేతాలు ఇస్తోంది. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైసీపీ నేతల్ని టార్గెట్ చేస్తూ పలు కేసులు నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో అరెస్టు, జైలుకు పంపడంపై జగన్ ఇవాళ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇవాళ జరిగిన ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల వైసీపీ లీగల్ సెల్ నాయకుల భేటీలో జగన్ మాట్లాడారు. తమకు గిట్టని వారు, నచ్చని వారిపై దౌర్జన్యం చేస్తున్నారని, ఎవరైనా స్వరం గట్టిగా వినిపిస్తే తట్టుకోలేని వైనం కనిపిస్తోందని ఆరోపించారు. ఎలాగైనా తీసుకుని పోయి వారిని జైల్లో వేయాలన్న కక్ష కనిపిస్తోందన్నారు. ఎలాగైనా వారిని చిత్ర హింసలు పెట్టాలని ఆలోచిస్తున్నారన్నారు. వారి పరువు తీయాలనే నీచమైన సంస్కృతి కనిపిస్తోందన్నారు.ఈ సందర్భంగా అరెస్టులపై స్పందిస్తూ.. ఒక మనిషిని జైల్లో పెట్టడం అత్యంత హేయమని జగన్ వ్యాఖ్యానించారు. అది వారి పరువు, ప్రతిష్టతో ఆడుకోవడమే అన్నారు. అన్నీ తెలిసి కూడా ఇవన్నీ చేస్తున్నారన్నారు. తప్పు చేయకపోయినా బురద వేస్తున్నారన్నారు. వైయస్సార్‌సీపీ కార్యకర్తల్ని వేధింపులకు గురి చేస్తున్నారని, తప్పుడు సాక్ష్యాలు, అక్రమ కేసులతో కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారికి తోడుగా నిలబడుతున్న పార్టీ లాయర్లను జగన్ అభినందించారు. వారి అంకితభావం, సేవలన్నీ గుర్తు పెట్టుకుంటామన్నారు. జగన్ 2.0 లో వారందరికీ పూర్తి న్యాయం చేస్తామన్నారు.మరోవైపు అమరావతి నిర్మాణం పేరుతో యథేచ్ఛగా దోపిడి చేస్తున్నారని, చదరపు అడుగు రూ.4 వేలు లేదా రూ.4500కు బ్రహ్మాండంగా కట్టొచ్చని జగన్ తెలిపారు. లగ్జరీగా ఎక్కడైనా, హైదరాబాద్, బెంగళూరులో కట్టొచ్చన్నారు. కానీ అమరావతిలో చదరపు అడుగు నిర్మాణాన్ని రూ.9500, రూ.10 వేలకు ఇచ్చారన్నారు. 10 శాతం మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చి, 8 శాతం తీసుకుంటున్నారు. ఇది కూడా కళ్లముందే కనిపిస్తున్న నిజమన్నారు. విద్యుత్ ఒప్పందాల విషయంలోనూ ఇదే పరిస్థితి అన్నారు. ఇన్ని మోసాలు, దారుణాలు చేస్తున్న వారికి దేవుడు బుద్ధి చెబుతాడని, తంతే ఎక్కడ పడతారో.. వాళ్లకూ తెలియదన్నారు.

# మా మనసూ బంగారమే

- పీ4 కార్యక్రమంలో మేమూ భాగస్వాములవుతాం
- మార్గదర్శులుగా రోటరీ మిడ్‌టౌన్, స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్



విజయవాడ,ఆగస్టు 05 (రాయల్ జర్నలిజంసమాజాన్ని పేదరికం నుంచి దూరం చేయాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంలో మేము సైతం భాగమవుతామంటూ రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్, స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ముందుకొచ్చారు. ఈ మేరకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు తమ ఆసక్తిని తెలియజేశారు. రోటరీ మిడ్‌టౌన్, స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఎప్పుడూ లేని విధంగా శూన్య పేదరికం లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని తీసుకొచ్చిందని, . బంగారు కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు ముందుకు రావాలని ఇచ్చిన పిలుపునకు చాలామంది వ్యక్తులు, సంస్థలు స్పందించి ముందుకురావడం సంతోషాన్నిస్తోందన్నారు. జిల్లాలో మొత్తం 86,398 బంగారు కుటుంబాలు ఉండగా.. సమాజం మనకెంతో ఇచ్చింది.. తిరిగి మనం సమాజానికి ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో ఇప్పటికే 4,448 మంది మార్గదర్శులుగా నమోదై 35,357 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు వివరించారు. బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా పిల్లలకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు, వైద్య సేవలు తదితరాల్లో మార్గదర్శులు మద్దతునిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. దీంతో సామాజిక బాధ్యతగా మొదటగా వంద కుటుంబాలను దత్తత తీసుకుంటామని.. తమ లక్ష్యం వెయ్యి కుటుంబాలు అని, ఈ కుటుంబాలు అన్ని విధాలా పైకి వచ్చేందుకు సహాయసహకారాలు అందిస్తామని రోటరీ మిడ్‌టౌన్ ప్రతినిధులు తెలిపారు. తాము కూడా కొన్ని కుటుంబాలను దత్తత తీసుకొని, ఆ కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు కృషిచేస్తామని స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో రోటరీ మిడ్‌టౌన్ ప్రెసిడెంట్ వి.చంద్రశేఖర్, సెక్రటరీ పి.నాగవసంత్ కుమార్, స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వి.భారతీదేవి, ట్రెజరర్ టి.మాధురి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల అభ్యున్నతే ఎమ్మెల్యే ఏలూరి లక్ష్యం

**పర్చూరులో బర్లీ కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంజి వెంకటరావు**



గుంటూరు,ఆగస్టు 05 (రాయల్ జర్నలిజం) అన్నదాతల అభ్యున్నతే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విశేష కృషి చేస్తున్నారని, పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించి మార్క్ ఫెడ్ ద్వారా బర్లీ కొనుగోలు చేస్తున్నట్లు పర్చూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుంజి వెంకటరావు అన్నారు. మంగళవారం పర్చూరు మార్కెట్ యార్డులో యద్దనపూడి మండలానికి సంబంధించి రైతుల బర్లీ పొగాకు కొనుగోలు చేసేందుకు ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆ మండల నేతలతో కలిసి ప్రారంభించారు. తొలుత రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి కొనుగోలు ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రైతులు ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే ఏలూరి పొగాకు బోర్డు పరిధిలో లేని బర్లీ పొగాకును కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు లను ఒప్పించి ప్రభుత్వమే బర్లీ కొనుగోలు చేసేలా విశేష కృషి చేసిన రైతు బాంధవుడు ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ ఎక్కడా లేని సంచలన నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. ఎమ్మెల్యే ఏలూరి చేపట్టిన మహా యజ్ఞం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రైతులందరూ సమయమనం పాటించి పంట ఉత్పత్తులను విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యద్దనపూడి మండలం అధ్యక్షుడు రంగయ్య చౌదరి, నాయకులు సీతయ్య, తారక రామారావు, సుధీర్, వాసు, రాము చంద్రశేఖర్ నాగబాబు తదితరులున్నారు.

# సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా కొండపల్లి

**సమష్టి కృషితో లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి**
**ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పెండింగ్ పనులపై దృష్టిపెట్టండి**
**ఆర్చ్ పనులను సత్వరం ప్రారంభించి పూర్తిచేయండి: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ,ఆగస్టు 05 (రాయల్ జర్నలిజం) రాష్ట్రంతో పాటు దేశ, విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన కొండపల్లి బొమ్మల ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా, భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించేలా చేపట్టిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి వీలైనంత త్వరగా పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని.. కొండపల్లిని ఒక మోడల్ గ్రామీణ సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా మార్చడానికి సమష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు.కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్‌లో కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ (ఏపీటీఏ), యంగ్ ఇండియన్స్ (వైఐ) అమరావతి చాప్టర్.. కొండపల్లిని మోడల్ గ్రామీణ సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి పనిచేసేందుకు ముందుకొచ్చాయి. ఈ ఆర్థికేతర భాగస్వామ్యం కొండపల్లి బొమ్మలకు కొత్త వైభవం తేవడంతో పాటు యువత నేతృత్వంలోని కొత్త ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన, బ్రాండింగ్, ఎస్‌హెచ్‌జీ వ్యవస్థాపకత వంటి వాటికి ఉపయోగపడు తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. సృజనాత్మక పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు వీలవుతుందన్నారు. కొండపల్లి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో కళాత్మక సౌందర్యం ఉట్టిపడేలా మ్యూరల్ పెయింటింగ్స్ పనులు పూర్తయ్యాయని.. మిగిలిన సుందరీకరణ, ఆర్చ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మల చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క ప్రాచుర్యాన్ని, బొమ్మలకు సంబంధించిన విశేషాలను పర్యాటకులకు కళ్లకు కట్టినట్లుగా తెలియజేసి ప్రత్యక్ష అనుభూతి పొందేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను తీర్చిదిద్దుతున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.సమావేశంలో టూరిజం విజయవాడ హబ్ రీజనల్ డైరెక్టర్ వైవీ ప్రసన్నలక్ష్మి, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, టూరిజం కన్సల్టెంట్ సాహితి, ఏపీటీడీసీ డీఈ కుమార్, ఏపీటీఏ, వైఐ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎంఆర్ఎఫ్ రక్షణ కవచం

- వైద్యాన్ని పేదలకు చేరువ చేస్తున్నాం
- సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో వైద్యానికి పెద్ద పీట
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- రూ.49 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



గుంటూరు,ఆగస్టు 05 (రాయల్ జర్నలిజం)గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో వైద్య సహాయం అందుతోంది. సీఎం రిలీఫ్ ఫండ్ ప్రతి కుటుంబానికి ఆర్థిక రక్షగా నిలుస్తోంది. ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో పేదింటికి వైద్య సహాయం నడిచి వస్తోంది. నియోజకవర్గ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఇప్పటి వరకు సుమారు రూ.5 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వైద్యానికి పెన్నిధిగా మారింది. స్థానిక శాసనసభ్యుల వారి కార్యాలయంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.49 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే నసీర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి రక్షణ కవచమని అన్నారు. రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలపాలిట సంజీవనిలా మారిందని తెలిపారు. గత ప్రభుత్వంలో అనారోగ్యానికి గురైన పేదలు ప్రభుత్వాస్పత్రులకు వెళితే అక్కడ సరైన వసతులు ఉండేవి కాదని గుర్తు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు వైద్యశాలలను సంప్రదిస్తే అక్కడ అయ్యే ఖర్చులకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండేదని చెప్పారు. ఆ అప్పులు తీరాలంటే వారి తమ ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితి ఉండేదని అన్నారు. కనీసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకోవాలని ప్రజలు మొరపెట్టు కుంటే ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. దీంతో ప్రజలు వైద్యం అందక తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొనే వారని విమర్శిం చారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సీఎం సహాయనిధి పేదల పెన్నిధిగా మారిందని తెలిపారు. పేదలకు ఏ కొంచెం అనారోగ్యం చుట్టుముటినా ధైర్యంగా ఆస్పత్రులకు వెళ్లి చిరునవ్వుతో ఆరోగ్యంగా తిరిగి వస్తున్నారని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు రూ.5 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు నిరుపేదలకు అందించామని వెల్లడించారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లా డుతూ తమ కుటుంబాలను సీఎం చంద్రబా బు, ఎమ్మెల్యే నసీర్ దేవుడిలా ఆదుకున్నారని, వారికి రుణపడి ఉంటామని తెలిపారు.

# భక్తులు సమర్పించు కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొనుటకు బహిరంగ వేలం ప్రకటన

చందోలు,ఆగస్టు 05 (రాయల్ జర్నలిజం) చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగలాముఖి బండ్లమ్మ అమ్మవారి దేవస్థానములో భక్తులు సమర్పించు కొబ్బరి చిప్పలు పోగుచేసుకునే హక్కు కొరకు ఈనెల 7వ తారీఖు గురువారం ఉదయం 11 గంటలకు అమ్మవారి ఆలయ ఆవరణ యందు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో లీజు లైసెన్స్ కొరకు బహిరంగ వేలం పాట జరుగును ఆసక్తి గలవారు 5000 డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనవచ్చునని, ఇతర వివరాలకు ఆలయమునందు సంప్రదించవచ్చునని ఆలయ కార్య నిర్వహణ అధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.

# ప్రజా ఆరోగ్య మే ప్రభుత్వ లక్ష్యం



బాపట్ల,ఆగస్టు 05 (రాయల్ జర్నలిజం) అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.మంగళవారం బాపట్ల పట్టణంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గం లోని పిట్టలవానిపాలెం మండలం లో అర్హులైన 22 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ. 13,52,443/- విలువ గల చెక్కలను ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని, వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా




మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీఎం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అతి చేరువగా వాట్సప్ గవర్నెన్స్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య

**కంచికచర్ల :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమం 'వాట్సప్ గవర్నెన్స్'. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, వినతులను సులభంగా అధికారులకు చేరవేయవచ్చు మరియు వివిధ ప్రభుత్వ సేవలను వాట్సాప్ ద్వారా పొందవచ్చు. ఈ నేపథ్యంలో, మంగళవారం నాడు గాంధీ సెంటర్ నుంచి మెయిన్ బజార్ వరకు నిర్వహించిన వాట్సాప్ గవర్నెన్స్ ర్యాలీలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు పాల్గొన్నారు.ఈ ర్యాలీలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, శ్రీమతి తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య ఆశయాలకు కట్టుబడి, పాలనను ప్రజల వద్దకే తీసుకొచ్చేందుకు కృషి చేస్తోంది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు తమ ఇంటి నుంచే 161 రకాల పౌర సేవలను పొందవచ్చు. ఇది పారదర్శక, సమర్థవంతమైన పాలనకు ఒక మైలురాయి," అని అన్నారు.ర్యాలీలో ప్రజలు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొని, 'మన మిత్ర' పేరుతో ప్రారంభమైన ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా, వాట్సాప్ గవర్నెన్స్ కోసం కేటాయించిన అధికారిక నంబర్ 9552300009 ద్వారా సేవలను ఎలా పొందాలో ప్రజలకు తెలియజేశారు. శ్రీమతి తంగిరాల సౌమ్య గారు మరోమారు ప్రజలను ఉద్దేశించి, "ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో మన ప్రభుత్వం పని చేస్తోంది. ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగిం చుకోవాలని కోరుతున్నాను," అని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో వాట్సాప్ గవర్నెన్స్ పట్ల ఉత్సాహం మరియు అవగాహన పెరిగింది, ఇది రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రజాకేంద్రిత విధానానికి నిదర్శనంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ లోవరాజ్, మండల ఎమ్మార్వో సురేష్, అధికారులు మరియు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల డిమాండ్లను పరిష్కరించాలి: ఏపీజేయూ భగవాన్, విజయ



భీమవరంఆగస్టు 05 : జర్నలిస్టులు సమస్యలకు పరిష్కారం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా మంగళవారం భీమవరంలోని జిల్లా కలెక్టరేట్ లోని డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ మొగిలి వెంకటేశ్వర్లుకు సోమవారం ఏపీజేయూ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ భగవాన్, విజయ్ కుమార్ లు వినతి పత్రాన్ని అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లాల్లో ప్రభుత్వ ఆధీనంలో జిల్లా ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసి అర్హత ఉన్న జర్నలిస్టులందరికి సభ్యత్వాలు ఇచ్చేలా కృషి చేయాలన్నారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్లు మంజూరు చేయాలన్నారు. ప్రవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించే జర్నలిస్టుల పిల్లలకు కేజీ నుంచి పీజీ వరకు నూరు శాతం ఫీజు రాయితీ అందించాలన్నారు. జిల్లా అక్రెడిటేషన్ కమిటీలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ ప్రతినిధులకు సభ్యులుగా అవకాశం ఇవ్వాలన్నారు. అర్హత ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలం మంజూరు చేసి ఇళ్ల నిర్మాణం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 50 శాతం సబ్సిడీ రుణం ఇవ్వాలన్నారు. జిల్లాలోని జర్నలిస్టులపై దాడులు, హత్యాయత్నాలు జరగకుండా జీవో నెంబర్ 84- 2018 ప్రకారం కఠిన రక్షణ చట్టాన్ని అమలు చేయాలన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు

కొత్తపేట ప్రాజెక్టు, ఆత్రేయపురం మండలం. ఆత్రేయపురం సెక్టారు, లొల్ల గ్రామములో అంగనవాడి సెంటర్ నందు. %జ. ఐ. ౖా.ా% గారు %ూ%. గజలక్ష్మి ఆద్వర్యములో గర్భిణులకు , బాలింతలకు, వారి కుటుంబ సభ్యులకు 6 నెలలు కేవలం తల్లిపాలను ఇవ్వాలి, ప్రసవించిన 1/2 గంటలోపు ముర్రిపాలు పట్టించవలెను అని సూచించి సలహాలు ఇవ్వడమైనది. తల్లిపాల ప్రాముఖ్యతను తెలియచేస్తూ ర్యాలి నిర్వహించినాము. ప్రతి గర్భిణీ, బాలింతల గృహములను %ఎశీబంవ జఱఅంట్% చేసి సలహాలు ఇవ్వటమైనది . ఈ కార్యక్రమాలను సూపర్ వైజర్ %ఖ%. పద్మావతిగారు నిర్వహించినారు. లొల్ల



గ్రామానికి చెందిన అంగన్వాడి సిబ్బంది హాజరయ్యారు.

## నరసయ్య అగ్రహారంలో సుమారు 3.7 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న

# రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ



భీమవరం:ఆగస్టు 05 :

భీమవరం పట్టణంలోని ఐదో వార్డ్ పరిధిలోని నరసయ్య అగ్రహారంలో సుమారు రూ. 3.70 కోట్లు వ్యయంతో నిర్మించబడుతున్న రోడ్డు, సెంట్రల్ లైటింగ్, డివైడర్, డ్రైనేజీ నిర్మాణ పనులను కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ గారు మంగళవారం సాయంత్రం పరిశీలించారు.కుమ్మరవల్లి రోడ్‌లో ఆర్టీసీ డిపో అవుట్ గేట్ కార్నర్ నుంచి దుర్గ కర్రీ పాయింట్ వరకు ఇప్పటి వరకూ ఉన్న 6 మీటర్ల రోడ్డును 11.6 మీటర్లకు విస్తరించి, మధ్యలో సెంట్రల్ డివైడర్, లైటింగ్ సిస్టం, రెండు వైపులా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీర్ త్రినాధరావు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మకు రోడ్డు పనులు జరుగుతున్న వివరాలు తెలియజేశారు. ప్రస్తుతం రోడ్డువిస్తరణ, అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పిడి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు వేగంగా సాగుతున్నాయని ఆయన మంత్రికి వెల్లడించారు. పరిశీలన అనంతరం కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పనుల జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నరసయ్య అగ్రహారంలో రోడ్డు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో ఈ ప్రాంతాన్ని



సుందరంగా తీర్చిదిద్దుతామని శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటరాజు, షేక్ మొహిద్దీన్, గోవర్ధన్, కాంట్రాక్టర్ మన్నే సతీష్ తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక ఆరోగ్యం




కాకినాడ ఆగస్టు 05 :క్రీడలు ఆరోగ్యాన్ని ధృడత్వమే కాకుండా శరీరం మంచి పట్టుత్వం కలిగి ఉంటుందని తద్వారా ఎంతో మానసిక ఉల్లాసం కలుగుతోందని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం కాకినాడలోని గోదావరి కళాక్షేత్రంలో కాకినాడ కింగ్స్ లోగో, జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నవీన్ మాట్లాడుతూ గతంలో క్రీడాకారులు వయసు మీరినా అవకాశం వచ్చేది కాదని ప్రస్తుతం ఉన్న వాళ్లకి ఏపీఎల్, ఐపీఎల్ అనే టోర్నమెంట్లు ఉపయోగంగా ఉంటున్నాయన్నారు. విద్యార్థులు టీవీ, సెల్ ఫోన్లకు అధిక ప్రాధాన్య ఇవ్వకుండా ఒత్తిడి లేని విద్యను అభ్యసించి క్రీడల్లో రాణించాలన్నారు. కాకినాడ కింగ్స్ పేరుతో మనకు ఒక క్రికెట్ జట్టు ఏర్పాటు కావడం ఆనందదాయకమని నవీన్ చెప్పారు. ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులకు తగు సౌకర్యం కల్పిస్తామని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాకినాడ కింగ్స్ ఫ్రాంచైజీ యజమానులు పుట్టా శరత్, అవినాష్, ఈవెంట్ ఆర్గనైజర్ కామిరెడ్డి రాజేష్, ఎల్ టిక్కూ, బన్నీ, తోట సుబ్బారావు నాయుడు, కాకినాడ కింగ్స్ క్రికెట్ కెప్టెన్ భరత్ తదితరులు పాల్గొన్నారు.




# ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా సమన్వయ కమిటీ సమావేశం లో కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి




కాకినాడఆగస్టు 05 : ఆగస్టు 15 వ తేదీన కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించ తలపెట్టిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఆ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టరేట్ కోర్టు హాలులో మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేలా వేడుకలను నిర్వహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టాలని చెప్పారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ పథకాల శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపడతామని ఆ మేరకు ఆయా విభాగాల పరిధిలో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఆయా శాఖల ప్రగతి నివేదికలను ఈ నెల 6వ తేదీలోగా పంపించాలని అన్నారు.ఆయా శాఖల పరిధిలో అత్యుత్తమ సేవలందించిన వారి పేర్లనే అవార్డులకు సిఫార్సు చేయాలని సూచించారు. అవార్డుకు గౌరవం పెరిగే విధంగా ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని మాత్రమే గుర్తించి పేర్లను ఈ నెల 7 వ తేదీలోగా పంపించాలని సూచించారు. నగరంలోని పోలీస్ మైదానంలో ఆగస్టు 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి జరిగే స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ప్రజలు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు, ఇతర ప్రముఖులు ఆహ్వానితులేనని పేర్కొన్నారు. స్టేజ్ అలంకరణ, సీట్ల ఏర్పాటు, సౌండ్ సిస్టం, తదితర ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ముందుగానే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వేడుకల రోజు అందరికీ సరిపడా తాగునీరు సమకూర్చాలని చెప్పారు. పోలీసు, ఎన్.సి.సి. విభాగాల వారు గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించాలని, సమన్వయం చేసుకోవాలని సూచించారు. వేడుకులకు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం అవుతారని ,ఆ మేరకు సీటింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉప ముఖ్య మంత్రి వర్యుల చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా , డిఆర్ఓ జె. వెంకట్రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజసేవే పరమావధి కావాలి: ఎమ్మెల్యే కొండబాబు

## సేవా కార్యక్రమాల తో చేయూత రవి జన్మదినోత్సవ వేడుకలు: ప్రముఖుల సమక్షంలో పి ఫోర్

కాకినాడ ఆగస్టు 05 : చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొండి రవికుమార్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా సామాజిక సేవా కార్యక్రమాలతో మంగళవారం నిర్వహిం చారు. సమావేశానికి చేయూత సంస్థ కార్యదర్శి అలీమ్ అధ్యక్షత వహించారు .ముఖ్యఅతిథిగా కాకినాడ అర్బన్ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ప్రత్యేక అతిధులుగా ఎమ్మెల్సీ రాజశేఖర్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎస్ రావు, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సాన ,లంక సాయిబాబు వనమాడి మోహన్ , వేముగంటి రామ నరసింహ రావు, డాక్టర్ వై వి పరశురామ్, యాతగిరి మద్వేష్ పాల్గొన్నారు. తొలుత స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కొండబాబు తో పాటు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి డాక్టర్ ఎస్వీఎస్ రావు లాంచనంగా ప్రారంభించారు. 16 సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ రాజశేఖర్ ప్రారంభించారు 3 అంబులెన్స్ సర్వీస్ ను ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ప్రారంభించారు మహిళలకు ఉపాధి నిమిత్తం కొత్త కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా అతిథులు చేతుల మీదుగా అందజేశారు. పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రముఖుల చేతుల మీదుగా సుమారు 80 మందికి అందజేశారు. రోటరీ డిస్ట్రిక్ట్ తరపున




విద్యార్థులందరికీ నోటు పుస్తకాలను రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ జన్మదినోత్సవ వేడుకలు సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించుకోవడం గొప్ప విషయం గా కొనియాడుతూ చేయూత రవి స్థాపించిన సంస్థ మరింతగా వృద్ధి చెందాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించడం బాధ్యతగా భావించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పి ఫోర్ బంగారు కుటుంబ కార్యక్రమంలో భాగస్వావలసిందిగా ఆయన పిలుపునిచ్చారు . ఆర్భాటాలకు పోకుండా నగదును సామాజి సేవకు ఖర్చు చేయడం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా చేయూత రవి ఉన్నారని కొనియాడారు . ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు. చేయూత సంస్థ నిర్వహణకు రోటరీ గోల్డెన్ జూబ్లీ భవనాన్ని అందజేయడం వల్ల ఎంతోమంది పిల్లలకు తద్వారా కుటుంబాలకు మేలు చేశారని నూతన భవన నిర్మాణానికి అవసరమైన స్థలం మంజూరు చేయడానికి తప్పక కృషి చేస్తామని అప్పటివరకు భవనాన్ని వినియోగించుకోవడానికి అనుమతి ఇవ్వవలసిందిగా డాక్టర్ రావు డాక్టర్ గోపిలను ఎమ్మెల్యే కొండబాబు కోరారు. చేయూత సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ మాట్లాడుతూ చేయూత సంస్థ ద్వారా సమాజంలో అనాధలు మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని నేడు 70 మంది దాకా ఆశ్రయం పొందుతున్నారని చెప్పారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అని ఉచితంగా సమకూర్చడం వల్ల మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఏర్పడిందని ధన్యవాదాలు తెలుపుకున్నారు. శాసనసభ్యులు కొండబాబు పి ఫోర్ పథకానికి చేయూత ఇవ్వాల్సిందిగా కోరారని అందులో భాగంగా నలుగురిని దత్తత తీసుకున్నట్లు ఆ పిల్లల్ని శాసనసభ్యులు సమక్షంలో చేయూత రవి అధికారికంగా ప్రకటించారు .ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 శాసనసభ నియోజకవర్గాలలో తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను ప్రతిరోజు నిర్వహిస్తున్నారు వివరించారు.

# పార్లమెంట్‌లో నావికులకి మద్దతుగా సానా సతీష్ బాబు గళం

కాకినాడఆగస్టు 05 : అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో విధులు నిర్వహిస్తున్న భారతీయ నావికుల భద్రత మరియు సంక్షేమంపై పార్లమెంటులో రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు కీలకంగా ప్రశ్నలు అడిగారు. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నావికులు ఎదుర్కొంటున్న ఘటనలను ఆయన ప్రస్తావించారు.ఈ ప్రశ్నకు స్పందించిన కేంద్ర పోర్ట్‌లు, షిప్పింగ్ మరియు వాటర్‌వేస్‌ల మంత్రిత్వ శాఖ వెల్లడించిన ప్రకారం, గత ఐదేళ్లలో మొత్తం 247 మంది భారతీయ నావికులు మరణించినట్టు, 129 మంది గల్లంతైనట్టు రికార్డు చేశారు. వీరంతా విదేశీ జెండా ఉన్న నౌకలు లేదా అంతర్జాతీయ జలాల్లో పనిచేసే భారతీయ నౌకలపై విధులు నిర్వహిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 2021 నుంచి 2024 మధ్యకాలంలో 23 మంది నావికులు మృతి చెందినట్టు, 5 మంది గల్లంతైనట్టు ప్రభుత్వం వెల్లడించింది.



2025లో (జూలై 31 వరకు) ఏ మృతి లేదా గల్లంతు ఘటనలు నమోదుకాలేదు.ప్రభుత్వం బాధిత కుటుంబాలకు చట్టపరమైన, లాజిస్టికల్, ఆర్థిక సహాయాన్ని అందించేందుకు పలు యంత్రాంగాలతో సమన్వయం చేస్తోంది. వీటిలో ఫ్లాగ్ స్టేట్లు, పోర్టు అధికారులు, భారత రాయబార కార్యాలయాలు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ వంటివి ఉన్నాయి. ఇలా బాధిత కుటుంబాలకు మద్దతుగా ప్రామాణిక విధానాల తయారీ పూర్తయింది.భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు, నావికుల భద్రతను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం వెరిఫికేషన్, ఫిర్యాదు పరిష్కారం, నియామక సంస్థల పర్యవేక్షణ, బయోమెట్రిక్ నావికుల గుర్తింపు కార్డులు (బి ఎస్ ఐ డి), అలాగే ఈ-గ్రీవెన్స్, ఈ-మైగ్రేట్ వ్యవస్థల ద్వారా ఎమిగ్రేషన్ మానిటరింగ్ వంటి పటిష్ట చర్యలు తీసుకుంటోంది.సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్న ద్వారా భారత నావికుల సంక్షేమం మరియు భద్రతపై, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారి సమస్యలపై, కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది.

# తెలంగాణ ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం..

## 28 వేల మంది పెన్షన్‌దారుల నుంచి రూ.60 కోట్లు రికవరీ



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సుమారు 28 వేల మందికి సంబంధించిన 60 కోట్ల రూపాయల పింఛను మొత్తాన్ని తిరిగి రాబట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అలానే ఈ 28 వేల మంది పేర్లను పింఛన్ల జాబితా నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరి ఎందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.. ఎవరి పింఛన్లు రికవరీ చేస్తున్నారు.. ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు కథేంటో తెలుసుకోవాలంటే తెలియాలంటే ఇది చదవాల్సిందే.తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. వారందరికీ అందజేసిన పింఛన్లను రికవరీ చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. ఈక్రమంలో సుమారు 28 వేల మంది నుంచి.. ఏకంగా 60 కోట్ల రూపాయల పింఛను మొత్తాన్ని రికవరీ చేసేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. మరి ఎందుకు ప్రభుత్వం ఇలాంటి చర్యలకు ఆదేశించింది.. ఎవరి పింఛన్లు రికవరీ చేయనున్నారు అనే వివరాలు మీకోసం..చనిపోయిన వారికి మంజూరు చేసిన పింఛన్లను రికవరీ చేయాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సంవత్సర క్రితం చనిపోయిన పింఛనుదారులకు కూడా చేయూత పెన్షన్లు అందజేశారు. ఈ క్రమంలో పోయిన సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఇలా 28 వేల మందికి రూ.60 కోట్ల మేర చెల్లింపులు జరిగినట్టు గ్రామీణ దారిద్ర్య నిర్మూలనా సంస్థ (సెర్ప్) తాజాగా గుర్తించింది.చేయూత పింఛన్లు అందుకుంటూ మరణించిన పలు విభాగాల లబ్ధిదారుల వివరాలను వారి కుటుంబ సభ్యులు అధికారులకు తెలియజేయలేదు. దీంతో సంవత్సర కాలంగా చనిపోయిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర కేటగిరీ లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నారు. అందువల్లే ఈ సమస్య ఎదురయ్యిందని అధికారులు తెలిపారు. ఈ లబ్ధిదారుల్లో కొందరికి నెలకు రూ.2,016, దివ్యాంగులకు నెలకు 4,016 రూపాయల చొప్పున సంవత్సర కాలం పాటు ప్రతి నెల వారి ఖాతాలో జమ చేస్తూ వస్తున్నారు. తాజాగా ఈ విషయం వెలుగులోకి రావడంతో.. సదరు పింఛన్‌దారుల కుటుంబీకుల నుంచి ఈ మొత్తాన్ని రికవరీ చేయడానికి అధికారులు చర్యలు చేపట్టారు.దీనికి సంబంధించి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మరణించిన లబ్ధిదారులు పేరు మీద జమ అయిన మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులు.. చనిపోయిన వారి బ్యాంక్ డెబిట్ కార్డులను ఉపయోగించి.. ఏటీఎంల నుంచి డబ్బు డ్రా చేసినట్లుగా అధికారులు గుర్తించారు. దీంతోపాటుగా మరణించిన 28 వేల మంది పింఛనుదారుల పేర్లను జాబితా నుంచి తొలగించిన్లుగా అధికారులు ప్రకటించారు. అలానే వృద్ధాప్య పింఛన్లకు సంబంధించి.. మరణించిన వారి భార్య లేదా భర్తకు పెన్షన్ అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.పింఛన్ల జారీలో మోసాలను అరికట్టడానికి.. సమస్యలను తొలగించడానికి రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గత నెల అనగా జులై 29 నుంచి జూలై పింఛన్ పంపిణీ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. పెన్షన్ లబ్ధిదారుల్లో కొందరికి వేలిముద్రలు సరిగా లేకపోవడంతో పాటుగా మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మొదటి విడతలో భాగంగా పోస్టాఫీసుల ద్వారా పెన్షన్ పొందే 23 లక్షల మందికి ఈ విధానాన్ని వర్తింపచేయనున్నారు. దీనికోసం ప్రత్యేక యాప్, కొత్త స్మార్ట్‌ఫోన్లు, సిబ్బందికి శిక్షణ వంటి పనులు పూర్తి చేశారు. ఈ కొత్త విధానంలో పెన్షన్ల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# హైదరాబాద్: ఇంట్లో సిలిండర్ పేలి.. వీధిలో వెళ్తున్న వ్యక్తి మృతి




హైదరాబాద్: హైదరాబాద్‌లో మరో విషాదం వెలుగులోకి వచ్చింది. ఇంట్లో గ్యాస్ పేలడంతో.. వీధిలో వెళ్తున్న ఓ వ్యక్తి చనిపోయాడు. మేడ్చల్‌లో ఈ దారుణం వెలుగు చూసింది. సిలిండర్ పేలి, రోడ్డుపై వెళ్తున్న వ్యక్తి దుర్మరణం చెందాడు. ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో ఆ ప్రాంతం ఉలిక్కిపడింది. ఈ ఘటనలో ఒకరు చనిపోగా.. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. అసలేం జరిగింది.. ఈ ప్రమాదం జరగడానికి కారణాలు ఏంటి అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.హైదరాబాద్ నగరంలో ఈ మధ్య కాలంలో ఊహించని ప్రమాదల బారిన పడి మృతి చెందుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. కొన్నిరోజుల క్రితం ఫ్రిజ్ డోర్ ఒపెన్ చేస్తుండగా.. కరెంట్ షాక్‌తో ఓ మహిళ చనిపోయిన సంగతి తెలిసిందే. తాజాగా నగరంలో మరో చోట పెను ప్రమాదం వెలుగు చూసింది. ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలి.. రోడ్డు మీద వెళ్తున్న ఓ వ్యక్తి మృతి చెందాడు. మేడ్చల్ లో ఈ దారుణ సంఘటన వెలుగులోకి వచ్చింది. సిలిండర్ పేలుడుకు సంబంధించిన భయానక దృశ్యాలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసిన ఈ సంఘటన వివరాలు..శ్రీరాములు గౌడ్ అనే వ్యక్తికి మేడ్చల్ పట్టణంలో మార్కెట్ రోడ్డు పక్కన ఒక భవనం ఉంది. పాతకాలం నాటి ఈ భవనంలో.. రోడ్డు వైపునకు ఒక మొబైల్ షాపు, రెండు పూల దుకాణాలు ఉన్నాయి. శ్రీరాముల గౌడ్ ఇంటి వెనకాల ఉన్న మరో నివాస గృహంలో అతడి చెల్లెలు తిరుపతమ్మ అనే 50 ఏళ్ల మహిళ నివాసం ఉంటున్నారు. అయితే సోమవారం రాత్రి రాత్రి 9.30 గంటల ప్రాంతంలో ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ భారీ శబ్ధంతో పేలింది. ఈప్రమాదంలో భవనంలో ఉన్న మూడు షాపులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. అలానే బిల్డింగ్ శిథిలాలు చుట్టు పక్కల ప్రాంతాల్లోకి ఎగిరి పడ్డాయి.ప్రమాదం జరిగిన సమయంలో ఓ వ్యక్తి భవనం సమీపం నుంచే రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తున్నాడు. ప్రమాద ధాటికి ఎగిరి పడ్డ శిథిలాలు.. ఆ వ్యక్తికి తగిలి అతడు తీవ్రంగా గాయపడ్డాడు. ఇది గమనించిన స్థానికులు అతడని వెంటనే ఆస్పత్రికి తరలిస్తుండగా.. దురదృష్టవాత్తు మార్గమధ్యలోనే చనిపోయాడు.ఇదిలా ఉంటే.. భవన శకలాల్లో కూరుకుపోయిన తిరుపతమ్మకు ఒళ్లు కాలి తీవ్రంగా గాయాలయ్యాయి. ఆమెతో పాటు భవనం పక్కన ఉన్న స్టేషనరీ దుకాణంలో పని చేసే మరో వ్యక్తి కూడా తీవ్రగా గాయపడ్డాడు. అతడి చేయి విరిగిపోయిందని సమాచారం. అలానే మొబైల్ షాపులో పని చేసే వ్యక్తికి కూడా గాయాలయ్యాని తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడి.. వైద్యం కోసం ఆస్పత్రికి తరలించారు.ఈప్రమాదంలో ఒకరు చనిపోగా.. ముగ్గురు గాయపడ్డారు. అయితే ఈ భవంన 50 ఏళ్ల నాటిదని అంటున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఏపీలో 108 వాహనాలకు కలర్ మార్చేశారుగా..

## కొత్త లుక్‌లో వాహనాలు చూశారా!




అమరావతి : ఏపీలో అంబులెన్స్‌ల రంగులు మారుతున్నాయి. గత ప్రభుత్వం వేసిన నీలం రంగును తొలించి.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొత్త కలర్ వేస్తోంది. ఈ మేరకు ఆ వాహనాలకు తెల్ల, ఎరుపు, పసుపు రంగులతో అంబులెన్స్‌లు మెరవనున్నాయి.. వాటికి రిఫ్లెక్టివ్ టేపులు కూడా ఉంటాయి. ఈ వాహనాల్లో అత్యాధునిక పరికరాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ వాహనాలకు కృష్ణా జిల్లాలోని మల్లవల్లి పారిశ్రామికవాడలో ఈ పనులు జరుగుతున్నాయి. ఈ అంబులెన్స్‌లను వీలైనంత త్వరలో అందుబాటులోకి రానున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో 108 అంబులెన్స్‌లకు కొత్త లుక్‌లో కనిపించనున్నాయి. గత ప్రభుత్వం వేసిన నీలం రంగును కూటమి ప్రభుత్వం తొలగిస్తోంది.. ఈ అంబులెన్స్‌లలో అత్యాధునిక పరికరాలు ఉంటాయి. ఇకపై అంబులెన్స్‌లు తెలుపు, ఎరుపు, పసుపు రంగుల్లో ఉంటాయి.. అంతేకాదు వాటికి రిఫ్లెక్టివ్ టేపులు కూడా ఉంటాయి. కృష్ణా జిల్లాలోని మల్లవల్లి పారిశ్రామికవాడలో ఈ పనులు జరుగుతున్నాయి. అలాగే సంజీవని పేరుతో 104 వాహనాలను తీర్చిదిద్దారు. ఈ వాహనాలపై ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి సత్యకుమార్ ఫోటోలు ఉంటాయి. కుశలవ కోచ్‌లో ఈ పనులు వేగంగా జరుగుతున్నాయి. వీలైనంత త్వరలో ఈ అంబులెన్స్‌లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇకపై కొత్త లుక్‌లో 108, 104 వాహనాలు రోడ్లపై తిరుగుతాయి.ఏపీలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆగస్టు నెలంతా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్, అధిక వేగం, హెల్మెట్ లేని ప్రయాణం, బ్లాక్‌స్పాట్‌ల వద్ద ప్రత్యేక తనిఖీలు చేస్తామన్నారు. 'సోమవారం నుంచి 10వ తేదీ వరకు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు జరుగుతాయి. 11 నుంచి 17వ తేదీ వరకు అధిక వేగంతో వెళ్లే వాహనాలపై నిఘా పెడతారు. 18 నుంచి 24 వరకు హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై చర్యలు తీసుకుంటారు. 25 నుంచి 31 వరకు బ్లాక్‌స్పాట్‌ల వద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తారు' అని తెలిపారు.ఏపీలో 2025-26 విద్యా సంవత్సరానికి పీజీ వైద్య విద్య కోర్సుల్లో రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. 2028-29 నాటికి ఆసుపత్రుల్లో ఎంతమంది స్పెషలిస్టులు కావాలో అంచనా వేసి ఈ నిర్ణయం తీసుకున్నారు. పీహెచ్‌సీ వైద్యులకు క్లినికల్ కోర్సుల్లో 15%, నాన్-క్లినికల్ కోర్సుల్లో 30% రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ వైద్యులకు పీజీ సీట్లలో రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం 17 పీజీ కోర్సుల్లో ఈ రిజర్వేషన్లు ఉంటాయి. క్లినికల్ సబ్జెక్టుల్లో 7 కోర్సులకు 15 శాతం రిజర్వేషన్ ఉంటుంది. అలాగే 9 నాన్-క్లినికల్ కోర్సుల్లో 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద 50 శాతం పీజీ సీట్లు అందుబాటులో ఉంటాయి. ఈ సీట్లలో ప్రభుత్వ వైద్యులకు రిజర్వేషన్ ప్రకారం ప్రవేశాలు లభిస్తాయి. మొత్తం 272 సీట్లలో క్లినికల్ విభాగాల్లో 154 సీట్లు, నాన్-క్లినికల్ విభాగాల్లో 118 సీట్లు ప్రభుత్వ వైద్యులకు అందుబాటులో ఉంటాయి. పీహెచ్‌సీల్లో మూడేళ్లు పనిచేసిన వైద్యులు ఈ రిజర్వేషన్లకు అర్హులు. రాష్ట్రంలో 1,144 ప్రభుత్వ పీహెచ్‌సీలు ఉన్నాయి. వీటిలో పనిచేసే 2,288 మంది వైద్యుల కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైద్యమంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.భ్రూణ హత్యలను ఆపడానికి ప్రభుత్వం ఒక కొత్త సంస్థను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ పేరు స్టేట్ లెవెల్ మల్టీమెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ . వైద్య, ఆరోగ్య- కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ దీనికి అధ్యక్షుడిగా ఉంటారు. ఈ సంస్థ పీసీ-పీఎన్‌డీటీ చట్టం- 1994ను అమలు చేస్తుంది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.


# రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇస్తా, టీడీపీలోకి వస్తా.. రాజ్యసభకు ఎంపీగా వెళతా: మాజీ ఎంపీ



అమరావతి : మాజీ ఎంపీ గల్లా జయదేవ్ రాజకీయాల్లోకి తిరిగి వచ్చే ఆలోచనలో ఉన్నారు. పార్టీ పెద్దలతో చర్చించాక నిర్ణయం తీసుకుంటానని ఆయన చెప్పారు. హర్యానా మాజీ డిప్యూటీ సీఎం దుష్యంత్ సింగ్ చౌతాలాతో కలిసి ఆయన కాణిపాకం వినాయకుడిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఏఈవో రవీంద్రబాబు వారిని స్వాగతించారు. 'పార్టీ పెద్దలతో చర్చిస్తున్నాను, నా అవసరం ఉంటే క్రియాశీలక రాజకీయాల్లోకి తిరిగి వస్తాను అన్నారు.టీడీపీలోకి వస్తా, రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇస్తానంటున్నారు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ . ఆయన హర్యానా మాజీ డిప్యూటీ సీఎం దుష్యంత్ సింగ్ చౌతాలాతో కలిసి చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందుకున్నారు.. పొలిటికల్ రీ ఎంట్రీపై మీడియా ప్రతినిధుల అడిగిన ప్రశ్నలకు గల్లా జయదేవ్ స్పందించారు. ' దేవుడి అనుగ్రహం, నా అవసరం ఉంటే మళ్లీ రాజకీయాల్లోకి వస్తా.. పార్టీ పెద్దలతో చర్చిస్తున్నాను. రాజ్యసభ ఎంపీగా వస్తాను. నేను ప్రజా సేవకు ఎప్పుడు సిద్ధంగా ఉంటాను.. కానీ సరైన సమయం వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ నిర్ణయాలు తీసుకుంటాను' అని తేల్చి చెప్పారు.రాష్ట్ర విభజన తర్వాత గల్లా జయదేవ్ తన తల్లి, మాజీ మంత్రి గల్లా అరుణకుమారితో కలిసి టీడీపీలో చేరారు. గల్లా జయదేవ్ 2014 ఎన్నికల్లో గుంటూరు ఎంపీగా టీడీపీ తరఫున పోటీచేసి విజం సాధించారు. గల్లా అరుణకుమారి చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. గల్లా జయదేవ్ పార్లమెంట్ వేదికగా చేసిన ప్రసంగాలకు ప్రశంసలు వచ్చాయి. జయదేవ్ 2019 ఎన్నికల్లో గుంటూరు నుంచి ఎంపీగా పోటీచేసి మరోసారి విజయం సాధించారు. అయితే ఆయన అనూహ్యంగా 2024 ఎన్నికలకు ముందు తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఆయన తన వ్యాపారాల్లో బిజీ అయ్యారు. గల్లా జయదేవ్ స్థానంలో పెమ్మసాని చంద్రశేఖర్ టీడీపీ తరఫున గుంటూరు ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు.. ఏకంగా కేంద్రమంత్రి అయ్యారు. జయదేవ్ రాజకీయాల్లో కొనసాగి ఉంటే కచ్చితంగా కేంద్రమంత్రి అయ్యేవారనే టాక్ నడిచింది.జయదేవ్ తండ్రి గల్లా రామచంద్రనాయుడు ప్రముఖ పారిశ్రామికవేత్త.. వారు అమర రాజా గ్రూప్‌ను నడిపిస్తున్నారు. జయదేవ్ తల్లి అరుణ కుమారి గతంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు.. మంత్రి పదవులు చేపట్టారు. గల్లా జయదేవ్ సతీమణి పద్మిని ప్రముఖ నటుడు సూపర్‌స్టార్ కృష్ణ కుమార్తె.. సూపర్ స్టార్ మహేశ్ బాబు జయదేవ్‌కు బావమరిది అవుతారు. అంతేకాదు జయదేవ్ కుమారుడు అశోక్ కూడా ఒకటి, రెండు సినిమాలు తీశారు.

# ఏపీలో ప్రభుత్వం సంచలన నిర్ణయం..

## ఆ ఉద్యోగులందరి తొలగింపు, వారికి నోటీసులు




అమరావతి : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. పలువురు ఉద్యోగుల్ని తొలగించింది. మరికొందరికి నోటీసులు జారీ చేసింది. కొందరు ఉద్యోగులు హాజరు విషయంలో అవకతవకలకు పాల్పడుతున్నట్లు తేలడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే మరికొందరు కూడా ఇలాగే చేశారని.. త్వరలో వారిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందంటున్నారు. కొందరు ఉద్యోగులకు విధులకు వెళ్లకుండానే అటెండెన్స్ మేనేజ్ చేసినట్లు చెబుతున్నారు.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (%ూాూాణజ%)లో తాజాగా ఒక మోసం బయటపడింది. ముఖం గుర్తింపు హాజరు (%ఖీ=ూా%) టెక్నాలజీని తప్పుదోవ పట్టించి.. విధులకు రాకుండానే హాజరు వేసిన ఉద్యోగులను తొలగించారు.. మరికొందరికి నోటీసులు జారీ చేశారు. విద్యార్థులకు నైపుణ్యాలు నేర్పే సిబ్బంది ఇలా చేయడం సంచలనంగా మారింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇది జరుగుతోంది.. కొందరు ఉద్యోగులు వేరే వాళ్ళతో హాజరు వేయించుకున్నారు.. ఈ వ్యవహారం తాజాగా బయటపడింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ముగ్గురు ఉద్యోగులను తొలగించింది.. మరో 10మందికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. త్వరలో మిగిలిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు అధికారులు.కొందరు ఉద్యోగులు విధులకు వెళ్లకుండానే హాజరు వేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఏపీఎస్ఎస్‌డీసీ సిబ్బంది తనిఖీలు చేశారు. ఒకే విభాగంలో 40 మంది ఉద్యోగులు తప్పుడు హాజరు వేసినట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. ఉద్యోగులు విధులకు వెళ్లని సమయంలో యాప్‌లో వేరే వారి ముఖం పెట్టి హాజరు వేసేవారని సమాచారం. ఉద్యోగులు విధులకు రానప్పుడు, వారి ముఖం తీసేసి, వేరే ఉద్యోగి ముఖం పెట్టేవారు. అసలు ఉద్యోగి వచ్చినప్పుడు, బోగస్ ఉద్యోగి ముఖం తీసేసి, అతని ముఖంతో హాజరు వేసేవారు. ఇలా చాలా మంది హాజరు నమోదు చేశారు. కొందరు ఉద్యోగులు విధులకు వెళ్లకుండా బయట తిరుగుతున్నారని ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై ఏపీఎస్ఎస్‌డీసీ టెక్నికల్ సిబ్బంది పరిశీలించారు. కొన్ని విభాగాల్లో జియోఫెన్సింగ్ ద్వారా హాజరును నమోదు చేస్తున్నారు. అయితే, నైపుణ్యాభివృద్ధి సంస్థలో ఎఫ్ఆర్ఏ ట్యాంపరింగ్ జరగడంతో ఇతర శాఖల్లోనూ ఇలాంటివి జరుగుతున్నాయా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, హాజరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా ముఖ చిత్రాలను మార్చకుండా లాక్ చేసిన చోట, డీడీవోల పాస్‌వర్డ్‌లతో ట్యాంపరింగ్ చేసే అవకాశం ఉందా అని ఆరా తీస్తున్నారు. అయితే, నైపుణ్యాభివృద్ధి సంస్థలో ఎఫ్ఆర్‌ఏను ట్యాంపరింగ్ చేసిన ఉదంతం బయటపడటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అన్ని విభాగాల్లో హాజరు ఎలా నమోదవుతుందో సర్వర్‌లో పరిశీలిస్తున్నారు. ఏపీఎస్ఎస్‌డీసీలో ట్యాంపరింగ్ ఎలా జరిగిందనే దానిపై విచారణ చేస్తున్నారు. ప్రధాన కార్యాలయంలో ఎవరైనా సహకరించారా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు.

# జనంపై రూ.30,000 కోట్ల విద్యుత్ ఛార్జీల భారం



అమరావతి :ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం– జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల వ్యాఖ్యలు చేశారు.విద్యుత్ సర్దుబాటు పేరుతో ప్రజల మీద ప్రభుత్వం విధిస్తున్నది సర్దుపోటు అని విమర్శించారు. పెంచేది లేదంటూనే జనాలకు చంద్రబాబు పెడుతున్నవి షాకుల మీద షాకులు.. అంటూ సెటైర్లు వేశారు. అవి ట్రూ అప్ ఛార్జీలు కాదు..సామాన్యుడిని నడ్డి విరిచే ఛార్జీలు.. అని చురకలు అంటించారు.విద్యుత్ సర్దుబాటు, ట్రూఅప్ ఛార్జీలను.. రాష్ట్ర ప్రజానీకాన్ని పీల్చి పిప్పి చేసే ఛార్జీలుగా వైఎస్ షర్మిల అభివర్ణించారు. జనం నెత్తిన చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పెడుతున్నది గుదిబండ అంటూ ధ్వజమెత్తారు. ఇప్పటికే 17,000 కోట్ల రూపాయల భారాన్ని ప్రభుత్వం జనాలపై మోపిందని గుర్తు చేశారు.ఇది చాలదన్నట్లు మరో 12,000 కోట్ల రూపాయల మేర అధిక భారాన్ని మోపాలని చూడటం దుర్మార్గమని షర్మిల మండిపడ్డారు. ట్రూ అప్ చార్జీల వసూళ్లపై విద్యుత్ నియంత్రణ మండలి ప్రజా అభిప్రాయం సేకరిస్తుంటే కూటమి ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటు అని విమర్శించారు.కరెంటు ఛార్జీల వీర బాదుడులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చంద్రబాబు వారసుడని ఎద్దేవా చేశారు షర్మిల. కూటమిని గెలిపిస్తే ఒక్క రూపాయి పెంపు ఉండదని చంద్రబాబు ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను ఆమె గుర్తు చేశారు. అవసరమైతే ఛార్జీల్లో 30 శాతం తగ్గిస్తామని గొప్పలు చెప్పారని పేర్కొన్నారు.తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత 14 నెలల్లోనే 30,000 వేల కోట్ల రూపాయల సర్దుబాటు భారాన్ని జనం నెత్తిన పెడుతున్నారని షర్మిల చెప్పారు. హామీలను మరిచి ఓటేసిన పాపానికి పేదోడి ఇళ్లను గుల్ల చేస్తున్నారని, ట్రూ అప్ తప్పు మీది కాదు సరే.. అలాగని గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ తప్పిదాలను ప్రజల నెత్తిన రుద్దుతారా? అని ప్రశ్నించారు.వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం పెట్టిన భారాన్ని జనాల దగ్గర ముక్కు పిండి వసూలు చేస్తారా? గత పాలకుల తప్పులను సరిదిద్దడం అంటే జనాలను బాదడమా? ఏనాడో వాడిన కరెంటుకు ఇప్పుడు అదనపు ఛార్జీలు వేయడం ఏంటి? ట్రూ అప్ పేరుతో ఎన్నాళ్లు ఈ దోపిడి? విద్యుత్ ఛార్జీల విషయంలో ప్రజలకు చంద్రబాబు చేసింది నమ్మక ద్రోహం అని అన్నారు.12,000 కోట్ల రూపాయల సర్దుబాటు భారాన్ని ప్రజలపై పడకుండా చూడాలని షర్మిల డిమాండ్ చేశారు. ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, వెంటనే చంద్రబాబు గారు ఏపీఈఆర్సీకి లేఖ రాయాలని అన్నారు. గతంలో విధించిన 17,000 వేల కోట్ల రూపాయల భారాన్ని సైతం వెనక్కి తీసుకోవాలని అన్నారు.

# అమెరికాతో ఉద్రిక్తతల వేళ.. తేల్చిసిన కేంద్రం: ఎన్డీఏ భేటీలో తీర్మానాలు



అమరావతి : భారత్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న వైఖరి వల్ల ఈ రెండు దేశాల మధ్య సత్సంబంధాలు సన్నగిల్లుతూ వస్తోన్నాయి.. కొంతకాలంగా. ఇష్టారాజ్యంగా భారత్ పై టారిఫ్ ను విధించడం వరకే పరిమితం కావట్లేదాయన. రష్యాతో వ్యాపారాలు చేయొద్దంటూ ఆర్డర్లు వేస్తోన్నారు.దీనికి భారత్ అంతే ఘాటుగా సమాధానం ఇచ్చింది. తాము మాత్రమే రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగించట్లేదని, స్వయంగా అమెరికా సహా పలు యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలు సైతం అదే పని చేస్తోన్నాయని తెలిపింది. ఇందులో జోక్యం తగదని సుతిమెత్తగా హెచ్చరించింది.ఈ పరిణామాల మధ్య కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ.. కొద్దిసేపటి కిందటే దేశ రాజధానిలో సమావేశమైంది. అమెరికాతో సంబంధాలు సహా పలు అంశాల గురించి కూలంకషంగా చర్చించింది. వాటిపై రూపొందించిన పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది.ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో 'ఆపరేషన్ సింధూర్'పై తీర్మానం ఆమోదించారు. ఈ తీర్మానంలో ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహాదేవ్ సమయాల్లో అసాధారణ ధైర్య సాహసాలు, నిబద్ధత కనబరిచిన సాయుధ బలగాలకు సెల్యూట్ చేసింది ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ. దేశాన్ని కాపాడాలనే వారి అచంచలమైన అంకితభావాన్ని ఈ తీర్మానం హైలైట్ చేసింది.పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ ప్రగాఢ సానుభూతి, గౌరవం ప్రకటించింది. ఈ క్లిష్ట సమయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రదర్శించిన అసాధారణ నాయకత్వాన్ని ఈ తీర్మానం ప్రశంసించింది. ఆయన అచంచలమైన సంకల్పం, దార్శనికత, రాజనీతిజ్ఞత, తిరుగులేని ఆదేశాలు దేశాన్ని సముచితంగా నడిపించడమే కాకుండా, భారతీయుల హృదయాల్లో ఐక్యత, గర్వం, కొత్త స్ఫూర్తిని రగిలించాయని తీర్మానంలో పేర్కొన్నారు.పహల్గామ్ దాడికి ప్రతిస్పందనగా.. ఈ ఏడాది మే 6–7 తేదీల్లో భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిందని, దీన్ని ప్రధాని మోదీ స్వయంగా పర్యవేక్షించారని ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ ప్రశంసించింది. దేశ సైనిక శక్తి, సుదృఢ నాయకత్వం.. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన వారి కుటుంబాలకు న్యాయం అందించిందని పేర్కొంది. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పటికీ క్షమించదని పునరుద్ఘాటించింది.ఆపరేషన్ సిందూర్ తర్వాత.. కేంద్రం చేపట్టిన కార్యక్రమాలను ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ గుర్తు చేసింది. ప్రధాని మోదీ ఆదేశాల మేరకు వివిధ పార్టీలకు చెందిన 59 మంది పార్లమెంట్ సభ్యులు.. 32 దేశాల్లో పర్యటించారని, పాకిస్తాన్, ఆ దేశం ప్రోత్సాహిత ఉగ్రవాదం గురించి ఆయా దేశాలకు వివరించాయని, మద్దతును కూడగట్టాయని పేర్కొంది.పహల్గామ్ దాడికి కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ను అమెరికా విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తించడాన్ని ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ స్వాగతించింది. టీఆర్ఎఫ్ ను గ్లోబల్ టెర్రరిస్ట్‌గా గుర్తించడం పట్ల హర్షం వ్యక్తం చేసింది. %దీ=×జూ% సభ్య దేశాలు సైతం పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఖండించాయని, ఇది భారత్ సాధించిన పురోగతిగా అభివర్ణించింది.

# ఆ రాష్ట్ర చిట్టచివరి గవర్నర్ కన్నుమూత

న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్య పాల్ మాలిక్ కన్నుమూశారు. ఆయన వయస్సు 79 సంవత్స రాలు. దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన న్యూఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మధ్యాహ్నం ఒంటిగంటకు తుదిశ్వాస విడిచారు.1946 జూలై 24న ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్‌లోని హిసావాడ గ్రామంలో జన్మించారు సత్యపాల్ మాలిక్. రెండేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయారు. విద్యార్థి జీవితంలోనే రాజకీయాల వైపు మొగ్గు చూపారు. ఆయనను క్రియాశీల రాజకీయాల్లోకి తీసుకువచ్చిన ఘనత చౌదరి చరణ్ సింగ్‌కు దక్కుతుంది.మాలిక్ 2018 ఆగస్టు నుండి 2019 అక్టోబర్ వరకు జమ్మూ కాశ్మీర్ కు గవర్నర్ గా పని చేశారు. ఆ రాష్ట్రానికి ఆయనే చివరి గవర్నర్. ఆయన పదవీ కాలంలోనే.. జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి గల రాష్ట్ర హెూదాను కల్పించడానికి ఉద్దేశించిన ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. జమ్మూ కాశ్మీర్ రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడిపోయింది.ఆ తరువాత సత్యపాల్ మాలిక్ గోవా గవర్నర్‌గా నియమితులయ్యారు. 2022 అక్టోబర్ వరకు మేఘాలయ గవర్నర్‌గా పనిచేశారు.



మాలిక్ రాజకీయ జీవితం 1970లలో సోషలిస్ట్ గా ప్రారంభమైంది. ఆయన 1974లో భారతీయ క్రాంతి దళ్ టికెట్‌పై ఉత్తర ప్రదేశ్ లోని బాగ్‌పత్ నుంచి అసెంబ్లీకి పోటీ చేసి విజయం సాధించారు.అనంతరం లోక్‌దళ్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. 1980 నుండి 1989 వరకు ఉత్తరప్రదేశ్ నుండి రాజ్యసభకు ఎంపికయ్యారు. కాంగ్రెస్, జనతాదళ్ వంటి వివిధ రాజకీయ పార్టీలో కొనసాగారు. 2004లో భారతీయ జనతా పార్టీలో చేరారు. 2017లో ఆయన బీహార్ గవర్నర్‌గా, 2018లో జమ్మూ కాశ్మీర్ గవర్నర్‌గా, 2019లో గోవా గవర్నర్‌గా, 2020లో మేఘాలయ గవర్నర్‌గా నియమితుల య్యారు.ఆ తరువత మోదీ ప్రభుత్వంతో ఆయన సంబంధాలు క్షీణించాయి. తన చివరి రోజుల్లో.. ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 2019 ఫిబ్రవరిలో జమ్మూ కాశ్మీర్ పుల్వామాలో చోటు చేసుకున్న భీకర ఉగ్రవాదదాడికి ప్రధానమంత్రి నరేంద్ర మో, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రత్యక్షంగా బాధ్యులని ఆరోపించారు.రైతు ఉద్యమం తర్వాత సత్యపాల్ మాలిక్, బీజేపీ మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. ఢిల్లీ సరిహద్దుల్లో 700 మంది రైతులు చనిపోవడం పట్ల కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. క్రియాశీలక రాజకీయాల నుంచి వైదొలగిన తరువాత అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స పొందుతూ కన్నుమూశారు.

# బిగ్ ప్లాన్ రెడీ చేస్తున్న జగన్ ..! చంద్రబాబుకు షాకిచ్చేలా కీలక అడుగులు..!

అమరావతి : ఏపీలో గత ఎన్నికల్లో అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్ కుంగిపోయి ఉంటారని, వచ్చే ఎన్నికల వరకూ తిరిగి కోలుకోవడం అసాధ్యమని అంతా భావించారు. దీంతో ఇంకా వైసీపీని అంటిపెట్టుకుని ఉన్న కాస్తో కూస్తో నేతల్ని కేసులు, దాడులతో టార్గెట్ చేస్తే ఇక ఆ పార్టీ కనుమరుగవుతుందని కూటమి సర్కార్ లెక్కలేసుకుంది. అందుకు తగ్గట్టుగానే ప్లాన్ ను అమల్లో పెట్టేసింది. అయితే జగన్ కూటమి ఊహకు అందనంత వేగంగా పావులు కదుపుతున్నారు.ఎన్నికల్లో ఓటమి తర్వాత ఏడాది పాటు బెంగళూరుకే ఎక్కువగా పరిమితం అవుతూ వచ్చిన జగన్.. తాజాగా పూర్తిగా గేరు మార్చేశారు. బెంగళూరు కంటే తాడేపల్లిలోనే ఎక్కువగా ఉంటూ, నేతల్ని కలుస్తూ, ప్రెస్ మీట్లు పెడుతూ, జిల్లాల్లో వరుసగా పర్యటిస్తూ హల్ చల్ చేస్తున్నారు. దీంతో ఇంత తక్కువ సమయంలో తమ అంచనాలకు భిన్నంగా జగన్ దూకుడు ప్రదర్శిస్తుండటం కూటమికి సైతం మింగుడు పడటం లేదు. ఈ నేపథ్యంలో జగన్ టూర్లలో వరుస కేసులు నమోదు చేస్తున్నారు.%అదే సమయంలో క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రజాప్రతినిధుల్ని, క్యాడర్ ను టార్గెట్ చేస్తూ వరుసగా కేసులు పెడుతున్నారు. తద్వారా వీరంతా వైసీపీని వీడి అధికార పార్టీల్లే చేరిపోతారని అంచనా వేశారు. కానీ అంచనాలకు భిన్నంగా పలు చోట్ల స్థానిక సంస్థల్లో ఇంకా వైసీపీ ఆధిపత్యం కొనసాగుతోంది. అంతెందుకు విజయవాడ కార్పోరేషన్ లో సైతం మేయర్ పీఠం వైసీపీ చేతుల్లోనే ఉంది. దీంతో మద్యం కేసును తెరపైకి తెచ్చి కీలక నేతల్ని అరెస్టు చేసి భవిష్యత్తులో జగన్ ను సైతం అరెస్టు చేస్తామని లీకులు ఇవ్వడం ప్రారంభించారు. కానీ సిట్ దూకుడు ఊహించిన స్థాయిలో లేకపోవడంతో తిరిగి కూటమి జగన్ అరెస్టు అంటూ మైండ్ గేమ్ ప్రారంభించింది.దీంతో జగన్ ఇప్పుడు వరుస కేసుల నుంచి తమ క్యాడర్, నాయకుల్ని రక్షించుకునేందుకు దీటైన వ్యూహంతో సిద్ధమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ లీగల్ సెల్ ను బలోపేతం చేస్తున్నారు. నిన్న తాడేపల్లిలో లీగల్ సెల్ కార్యాలయం ప్రత్యేకంగా ప్రారంభించారు. త్వరలో యాప్ తెచ్చి వైసీపీ క్యాడర్ నుంచి ఫిర్యాదులు తీసుకుంటామని, వాటిపై అధికారంలోకి వచ్చాక చర్యలు ఉంటాయని జగన్ స్వయంగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు.ఇవాళ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన వైయస్సార్‌సీపీ లీగల్‌సెల్ న్యాయవాదులతో జగన్ సమావేశం నిర్వహించారు. ఇందులో పార్టీ నేతల్ని ఎలా కాపాడుకోవాలన్న దానిపై వారికి దిశానిర్దేశం చేశారు. దీంతో




పాటు నిన్న తాడేపల్లిలో ప్రారంభించిన లీగల్ సెల్ కార్యాలయంలో నిత్యం లాయర్లను అందుబాటులో ఉంచడం ద్వారా పార్టీ నాయకుల్లో స్థైర్యం నింపాలన్ జగన్ భావిస్తున్నారు. భవిష్యత్తులో తాము వెనక్కి తగ్గకుండా ఇలాగే పోరాడితే చంద్రబాబు సర్కార్ పూర్తి స్థాయిలో టార్గెట్ చేయడం ఖాయమని అంచనా వేస్తున్న జగన్ ఈ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# ఏపీ సర్కార్ బంపరాఫర్: గీత కార్మికులకు 10 శాతం బార్ షాపులు!




అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గీత కార్మికులకు తీపికబురు ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోన్న మద్యం పాలసీలో కీలక మార్పులు చేస్తూ కొత్త బార్ పాలసీని ప్రవేశపెట్టనుంది. సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న ఈ కొత్త బార్ పాలసీలో భాగంగా.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బార్ షాపుల్లో 10 శాతం షాపులు గీత కార్మికులకు కేటాయించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.ఈ ప్రకారం మొత్తం 840 బార్లలో 84 బార్లు గీత వర్గాలకు రిజర్వ్ చేయబోతున్నట్టు సమాచారం. కాగా ఈ కేటాయింపు లాటరీ విధానంలో జరిగేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో గీత కార్మికులకు ఆర్థికంగా మరింత ప్రోత్సాహం లభిస్తుందని భావిస్తున్నారు. ఇప్పటికే వైన్ షాపుల కేటాయింపులో కూడా గీత కార్మికులకు 10 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్న సంగతి తెలిసిందే.మొదటి ప్రతిపాదనలో ఆదాయం తగ్గే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం బార్ల సంఖ్యను 840 నుండి వెయ్యికి పైగా పెంచే ఆలోచనలో ఉంది. రెండో ప్రతిపాదన అమలు చేస్తే, ఫీజు ఎక్కువ అయినా బార్ల సంఖ్య యథావిధిగా కొనసాగుతుంది. అలాగే, దరఖాస్తు ఫీజును రూ.5 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించింది. వైసీపీ హయాంలో బార్లకు వేలం పద్ధతిలో లైసెన్స్‌లు ఇవ్వగా.. ఇప్పుడు కొత్త పాలసీలో లాటరీ పద్ధతిని అనుసరించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత బార్లకు లైసెన్స్ పొడిగింపు కాకుండా, అన్నిటికీ తిరిగి లైసెన్స్‌లు జారీ చేయాలని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది.సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రంలో నూతన బార్ పాలసీ అమల్లోకి వస్తుందని.. సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ పాలసీకి క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక ఆధారంగా రూపురేఖలు రూపొందించామన్నారు. ఆల్కహాల్ తక్కువ ఉన్న మద్యం వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా నష్టాలను తగ్గించవచ్చని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.వైసీపీ పాలనలో మద్యం పాలసీని నిర్వాకంగా అమలు చేశారని విమర్శించిన సీఎం, కొత్త పాలసీ ద్వారా గత పాలనలో ఉన్న లోపాలను సరిచేస్తామని హామీ ఇచ్చారు. ఆదాయం కంటే ప్రజల ఆరోగ్యం ముఖ్యమని స్పష్టం చేశారు.

# ట్రంప్ ఫ్రస్టేషన్ వెనుక మోడీ ఆ కామెంట్స్ ? సాయిరెడ్డి షాకింగ్ ట్వీట్..!

అమరావతి : ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించి గత ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమి తర్వాత సైలెంట్ అయిపోయిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆ తర్వాత అన్ని పదవులకూ రాజీనామా చేసేసి ఏకంగా రాజకీయాలకే గుడ్ బై చెప్పేశారు. ఆ తర్వాత వ్యవసాయం చేసుకుంటానంటూ ప్రకటించిన సాయిరెడ్డి..ఇప్పటికే ఏదో ఒక రాజకీయాన్ని తవ్వుతూనే ఉన్నారు. అలాగే ప్రధాని మోడీ, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని పొగుడుతూ, సలహాలు ఇస్తూ కాలం గడిపేస్తున్నారు.అయితే ఇదే క్రమంలో విజయసాయిరెడ్డి ఇవాళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై చూపిస్తున్న అసహనాన్ని ప్రస్తావిస్తూ ఓ ట్వీట్ చేశారు. ఇందులో రష్యా చమురు కొంటున్నామన్న కారణంతో ట్రంప్ చూపిస్తున్న ఫ్రస్టేషన్ వెనుక అసలు కారణం మరొకటి ఉందని తెలిపారు. ఈ కారణం వెనుక ప్రధాని మోడీ చేసిన ఆ వ్యాఖ్యలు ఉన్నాయని సాయిరెడ్డి



వెల్లడించారు. దీంతో సాయిరెడ్డి ట్వీట్ పై చర్చ జరుగుతోంది. అలాగే ట్రంప్ తాను క్లాస్ కు ఆటోమేటిక్ మెంటార్ లా భావించడం మానుకోవాలని సూచించారు.భారత్ ఆపరేషన్ సిందూర్ ను నిలిపివేయడం, పాక్ తో కాల్పుల విరమణ వెనుక తాను ఉన్నట్లు ట్రంప్ పదే పదే చెప్పుకుంటున్న సమయంలో ప్రధాని మోడీ.. అది పూర్తిగా తమ సొంత నిర్ణయమని తేల్చిచెప్పేశారు. అయినా ట్రంప్ ఇప్పటికీ భారత్–పాక్ యుద్ధం ఆపింది తానేనని చెప్పుకుంటున్నారు. అయితే మోడీ ప్రకటన తర్వాత ట్రంప్ కు నోబెల్ శాంతి బహుమతి దక్కించుకునే అవకాశం పోయిందని, అందుకే ఇప్పుడు మోడీపై ట్రంప్ అసహనం చూపిస్తున్నారని సాయిరెడ్డి విశ్లేషించారు.%ఈ ట్వీట్ తో పాటు భారత విదేశాంగశాఖ జారీ చేసిన ప్రకటనను కూడా సాయిరెడ్డి జత చేశారు. ఇందులో విదేశాంగశాఖ రష్యా చమురు కొనుగోలు చేయడం వెనుక ఉన్న కారణాలను వెల్లడించింది. తమ దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తాము తీసుకున్న నిర్ణయం సరైనదే అని విదేశాంగశాఖ ఇందులో చెప్పుకుంది. దీంతో ఇప్పుడు సాయిరెడ్డి ఆ ట్వీట్ ను షేర్ చేస్తూ రష్యా చమురు కొనుగోలు నిర్ణయం కరెక్టేనని, ట్రంప్ ఫ్రస్టేషన్ వెనుక పైకి చెప్పుకుంటున్నట్లు ఇది కారణం కాదని తేల్చేశారు.

# The high cost of war: Who really wins when young lives are lost?

As tensions between India and Pakistan simmer dangerously close to conflict, the toll is already immense. From billion-dollar defence expenditures to devastated trade, stock market shocks, and rising fuel taxes, the true cost of war is borne not by Generals or Governments — but by the people I am sick and tired of old men sending young innocent boys to die in their wars," said George McGovern, a US senator who was a voice against the Vietnam War.That was indeed a sane voice for warring countries. It is not just young boys, but now girls as well and it has a terrible cost on a country in terms of monetary expense and well-being. So far, it is not a war between India and Pakistan. It is the warming-up process — and it, too, has a cost. Missiles, drones, aircraft, machine guns, rifles, or every bit used for the war has cost — including food for the warring men.Most battleground materials are never collected and left there. It dumps costs on the people of the country that supports a war. A major loss since May 7 is the death of Rajouri's Additional Deputy Commissioner Raj Kumar Thapa in a Pakistan shelling. There have been at least 19 deaths of other civilians and many injured, apart from the losses along the border.Pakistan specialises in low-cost manoeuvres but inflicts heavy losses on India through proxy wars, air space closure, and decoy unarmed or low-explosive drone attacks in swarms near Jaisalmer. It attracts heavy responses from India as it cannot risk not to combat.The common joke is, "Decoy Rs 10 drones face million-dollar action." So how much India might have spent in the first three days of the assault since May 7 can be an approximation.Thirty-two airports closed and many flights were cancelled. Suspension of commercial IPL cricket is expensive. The BSE stock investors have lost Rs 13 lakh crore since May 6. The BSE lost 156 points — Rs 6 lakh crore — on May 6; gained 106 points on May 7; lost 412 points — nearly Rs 5 lakh crore — on May 8; and lost 880 points — about Rs 2 lakh crore — on May 9 as tension mounted.Both currencies of India and Pakistan are under pressure. BrahMos missiles cost between $2.5 to $5.6 million. Smaller missiles cost less. Kamikaze drones cost $500 each. The sorties are never flown alone.Deployment, manning, logistics, and troop movements have separate costs. Precision bombardment with hi-tech drones costs Russia roughly $350,000 per target struck.The Kh-22 air-to-ground missile's target cost is said to be around $1 million. During the low-intensity Kargil conflict, India reportedly spent Rs 14.6 billion per day while Pakistan spent close to Rs 3.7 billion per day.According to an analysis by the UAE-based Foreign Affairs Forum, even a brief conventional war could cost India between Rs 1,460 crore and Rs 5,000 crore per day. A prolonged conflict could trigger massive economic disruptions, with estimated daily losses surpassing $17.8 billion (Rs 1.34 lakh crore). The cost of the present conflict is so heavy that the Government is mulling recovering some of it from common citizens. It is considering doubling excise duty on petrol and diesel to Rs 4 from Rs 2 levied a fortnight back.It is estimated to realise Rs 64,000 crore. This is over the 2025–2026 defence allocation of Rs 6.81 trillion (USD 78.3 billion), a 9.5 per cent rise over 2024–25. Of this, only 26.4 per cent is for new acquisitions.Pakistan increases its 2025–26 military budget by 18 per cent to Pakistani Rs 6.8 lakh crore ($80 billion). About 22 per cent is for new weapons. A report by the Federation of Indian Chambers of Commerce and Industry highlights that ongoing India–Pakistan tensions have significantly limited trade between the two — making it minimal compared to India's trade with neighbours like Bangladesh and Sri Lanka.Following the Pulwama attack, Pakistan's exports to India plummeted from $550 million to just $480,000, while Indian exports — mainly pharmaceuticals, chemicals, and agricultural goods — totalled around $1.2 billion.The India–Pakistan conflict squeezes out 3 per cent of India's economic potential, according to an analysis done by the Mumbai-based think tank Strategic Foresight Group in 2004.In a report titled Cost of Conflict, the group analysed military expenditures of the two countries to conclude that even low-intensity warfare could have "financial costs, human lives and policy losses." Each war — 1948, 1962, 1965, 1971, and 1999 Kargil — cost the nation enormously. Since 1947, each war brought claims of victory — but both sides paid in blood, broken trust, and lost chances for peace. Kashmir remains contested and borders tense. The borders didn't just divide land — they divided minds. Decades later, the quest is if either side truly won, or did both lose what mattered most? Let us take the crucial Peer Panjal Pass.After tough battles and the loss of soldiers' lives, India won and returned it to Pakistan at the negotiating table. By 2003, India had raised its military budget from Rs 560 billion to Rs 653 billion, while Pakistan's increased slightly from Rs 158 billion to Rs 160 billion.Parliament Attack Post the December 13th, 2001 terrorist attack on Parliament House, India spent $600 million between December 2001 and January 2002, and Pakistan $400 million on military preparedness.According to the Strategic Foresight Group, an Indian think tank, the total cost of the standoff — driven by heightened tensions and the looming threat of nuclear conflict — exceeded $3 billion in just a few months.In the 1971 war, around 3,843 Indian soldiers and nearly 8,000 Pakistani soldiers lost their lives, with the conflict ending in India capturing over 93,000 Pakistani prisoners of war. While exact figures on civilian casualties and disappearances are unavailable, the Strategic Foresight Group estimates that the four wars between India and Pakistan directly affected at least one lakh families through human loss.Pakistan reneges repeatedly on its commitment to peace. It foments a terror proxy war, imposing huge costs on India."Although there have been occasional moves toward confidence — building measures and, most recently, toward more open borders for trade, deep mistrust and suspicion mark this sibling rivalry," said a paper by the US-based Atlantic Council, which analysed the opportunity cost of an India – Pakistan conflict, arguing that war is the last thing the subcontinent needs.The remedy is not simple. The common forum, SAARC, has been supine for a decade. Pakistan should be forced to the negotiating table before yet another flare-up.A low-cost war suits Pakistan — but India must call the shots to save young lives, economic growth and the future of the Indian subcontinent. For now the war is paused and that is a sigh of relief but efforts must be made to make it permanent.

# Don't undermine oil self-reliance to fund fertiliser subsidy

The Government should focus on curbing systemic inefficiencies in the fertiliser subsidy regime. Funding fertiliser subsidy by oil money undermines the Fund's core purpose of boosting domestic oil and gas capabilities, jeopardising long-term energy security for short-term fiscal opticsThe Government should focus on curbing systemic inefficiencies in the fertiliser subsidy regime. Funding fertiliser subsidy by oil money undermines the Fund's core purpose of boosting domestic oil and gas capabilities, jeopardising long-term energy security for short-term fiscal optics.For the first time, in the nearly five-decade history of implementing the Fertiliser Subsidy Scheme, the Union Government has decided to dip into the Oil Industry Development Fund (OIDF) to finance a portion of the subsidy requirement under the Scheme. The amount to be drawn from the OIDF is Rs 13,000 crore in the revised estimates (RE) for the financial year (FY) 2024–25 and Rs 24,600 crore in the Budget estimate (BE) for FY 2025–26.In the backdrop of successive and steep increases in the international prices of crude oil and petroleum products since early 1973, and urgent need for achieving progressive self-reliance in petroleum — based industrial raw materials, in 1974, the then Government set up the OIDF by enacting the Oil Industry (Development) Act, 1974.The Act provided for the levy of a cess/excise duty on crude oil (later its ambit was expanded to include natural gas) produced in the country and delivered to the refineries to be utilised for approved schemes in the fields of oil exploration and production, and the refining, marketing and distribution of petroleum products and research and development. In due course, the scope of the Fund was extended to cover other sectors such as the downstream processing of petroleum feedstocks.Fertiliser subsidies are payments made to manufacturers or importers to cover the excess of the cost of production/import and distribution (or cost of supply) over a low maximum retail price (MRP) they are directed by the Union Government to charge from the farmers.The subsidy on each tonne of fertiliser produced (or imported) and sold is the difference between the cost of supply and MRP. Multiplied by the total quantity of fertiliser sold, it gives aggregate subsidy payments.In the case of urea, MRP is under 'statutory' control. The excess cost of supply over MRP is reimbursed to the manufacturer as subsidy which varies from unit to unit depending on the cost. These reimbursements are made under the so-called New Pricing Scheme (NPS).For non-urea fertilisers which are de jure decontrolled, the MRP is 'indirectly' controlled. The Government gives a 'uniform' subsidy on a per-nutrient basis to all manufacturers and importers under the Nutrient Based Scheme (NBS). The latter must deduct this from the cost to arrive at the MRP. All these exercises/determinations are made by the fertiliser ministry to arrive at the estimates of subsidy requirements under each category viz. urea and non-urea fertilisers.During the last five years, the Centre's outgo on fertiliser subsidy has consistently remained well above Rs 100,000 crore — FY 2020–21: Rs 137,000 crore; FY 2021–22: Rs 162,000 crore; FY 2022–23: Rs 251,000 crore; FY 2023–24: Rs 195,000 crore; FY 2024–25: Rs 170,000 crore. For FY 2024–25, while this is the revised estimate (RE) as given by Finance Minister Nirmala Sitharaman in the Union Budget for FY 2025–26 presented on February 1, 2025, she has taken approval for a further Rs 14,100 crore under the supplementary demands on March 10, 2025. That takes the total for the current FY to Rs 184,000 crore. For FY 2025–26, the BE is Rs 167,000 crore.We also see a trend whereby the actual subsidy outgo during a FY is invariably higher than the BE. During FY 2022–23, the actual at Rs 251,000 crore was more than double the BE of Rs 105,000 crore. During FY 2023–24, the actual was Rs 195,000 crore against BE of Rs 175,000 crore. During FY 2024–25, the actual expenditure of Rs 184,000 crore exceeded the BE of Rs 164,000 crore by Rs 20,000 crore. The scenario during FY 2025–26 is unlikely to be different. How is the subsidy funded? Generally, the Government has been



meeting the entire expenses on fertiliser subsidy from the Union Budget.However, during 2008–09 when the bill exceeded Rs 100,000 crore (courtesy of the global financial crisis), it issued 'fertiliser bonds' to fertiliser manufacturers instead of subsidy receivables. Before FY 2020–21, it also took recourse to what in jargon was called 'extra-budgetary resources' or EBRs in short. The glamorous arrangement allowed fertiliser companies to take loans from banks and financial institutions against subsidy dues from the Centre thereby enabling the latter to keep these liabilities off its balance sheet — thus rein in fiscal deficit (FD), albeit artificially.Beginning the FY 2020–21, Sitharaman ended this practice by 'fully' funding the subsidy from budgetary allocation. Now, given the Modi–Government's pledge to pursue its fiscal consolidation drive vigorously (having achieved FD of 4.8 per cent of GDP during FY 2024–25, it has targeted a further reduction in FD to 4.4 per cent for FY 2025–26), it has started feeling the stress. This has prompted the mandarins in the finance ministry to take recourse to funds transfer from the OIDF for meeting a portion of the expenditure on fertiliser subsidy. Is such a transfer justified? Under the Oil Industry (Development) Act of 1974, the funds collected in the OIDF can only be utilised for approved schemes in the fields of oil exploration and production, the refining, marketing and distribution of petroleum products and research and development. Fundamentally, these are like capital expenditures aimed at augmenting indigenous production capabilities — thereby furthering the objective of achieving self-reliance in oil and natural gas (NG). India is dependent on imports to meet over 85 per cent of its requirements of crude oil and 50 per cent of NG currently, so the need to pursue this objective at a greater pace cannot be overstated.To transfer funds from the OIDF for meeting a portion of the expenditure on fertiliser subsidy not only militates against the objective but will also be counter-productive as the spend on fertiliser subsidy is in the nature of revenue expenditure; it will not lead to creation of capital assets.The Government should not ignore this negative fallout in its obsession to trim FD in the short term. Instead of adopting the disingenuous method of pruning FD — this is what transferring funds from a 'dedicated fund' is tantamount to — the Government should look for ways to reduce fertiliser subsidies. Indeed, it is possible to bring about substantial savings. To get a sense, let us look at the Economic Survey (ES) 2015–16. According to the ES, as much as 24 per cent of the subsidy is spent on inefficient producers, 41 per cent is diverted to non-agricultural uses including smuggling to neighbouring countries, and 24 per cent is consumed by larger, presumably richer farmers.That leaves a tiny 11 per cent going to small and marginal farmers who constitute an overwhelming 86 per cent of the total number of farmers and should be eligible to get subsidy. By addressing these leakages/misuses, the Government can bring about a substantial reduction in subsidies.In the last ten years, it has taken several administrative steps such as neem coating of urea, release of subsidy to manufacturers only on fertiliser sale to farmers etc. But, these have failed to make a dent as the root cause remains unaddressed.This has to do with routing subsidy through manufacturers which enables them to sell at an artificially low MRP. This is an open invitation to dubious operators to divert the subsidised material for making illicit gains and no amount of tracking and policing can help in preventing it.The way forward is to stop routing subsidies through fertiliser manufacturers; instead, give them directly to farmers using the DBT (Direct Benefit Transfer) mechanism.

# The Unseen hands that build our world

On May 1, Workers' Day, we do more than mark a date — we remember a revolution born from blisters, built on dignity, and carried forward by the unbreakable spirit of those whose work shapes our lives, yet whose names we rarely know  She wakes not to an alarm but to the first strike of a hammer. There is no day, no night — just an endless chain of work that begins before sunrise and continues after dark. The hands that bear blisters are the ones that strengthen the nation's foundation. The sweat that falls to the ground raises towering buildings. Yet, these hands have been given more space on floors than in the pages of history.They haven't been counted — they've been brought down, bent low. But May 1 is the day when the worker straightened their back and told the world: No more.This day is not just a date on the calendar but a symbol of the consciousness that unites voices crushed for centuries. It is the echo of the strength hidden in the sweat of labourers — a strength that can redirect rivers, split mountains, and, most importantly, transform society's mindset.A worker is not just a person but an idea. An idea that says labour is the foundation of creation. No uniform, no title, no rank — yet these are the most real people in the world. They may not have degrees to show, but every perfectly aligned brick is proof of their skill.They are the ones who build cities but often get lost on their edges. They are denied entry to malls, yet they are the ones who build them. Labour is not just working; it is an unwritten poem, composed in lines of blisters, sweat, and unseen exhaustion.It is a battle — a battle for existence, dignity, and identity that is repeatedly crushed by being called 'unskilled'. But the truth is, the most vital skills belong to those without whom the world would become a stalled machine.Imagine for a moment: if workers stopped working for a day, what would happen? Cities would halt, streets would empty, and the framework of our so — called modernity would crumble. Yet, how often do we salute their labour?Today's era is one of technology and innovation. We talk of Digital India, start-ups, and artificial intelligence, but do we forget that the engine of all this still runs on human effort? The delivery boy pedalling through scorching afternoons to bring your package — do we see the exhaustion hidden in his smile?The welder whose eyes, sparked by more than just metal, forge the future — do we honour their art? Labour is no longer confined to factories; it is the story of every person who lives not for a 'job' but for a passion, even if that passion is to feed their family. It is the story of the rickshaw puller who carries the weight of his family with the strength of his legs.It is the story of the domestic worker who weaves dreams for her children, even if shenever attended school. These people are the backbone of our society, yet how often do we dismiss them as mere 'workers'?The workers' fight is not just for wages or working hours but for the respect their labour deserves. They often fight alone — sometimes with their voices, sometimes with tears, and sometimes in silence.But when they stand together, they change history. That day in 1886, when workers in Chicago demanded an eight-hour workday, was not just an event — it was a spark that ignited labour movements worldwide.Even today, when workers take to the streets, their voice represents not just themselves but every person who stands against injustice. No law, no Government, and no policy is greater than their collective consciousness. Workers' Day is not just a red mark on the calendar — it is a warning to systems that believe labourers only follow orders. They also ask questions, and when they do, the world must answer.We need a society where labour is seen not as a class but as a value. Where honest work is not looked down upon. Where a child who says, "I want to be a worker like my father," is met with respect, not pity. This will only be possible when we view labour not just as a means of survival but as an art — a matter of pride.We must understand that workers don't just work — they shape dreams. They don't just build structures — they lay the foundation of society. May 1 will truly be a festival when, instead of spending the holiday in malls, we take a step for workers' rights. When we listen to their stories and give their voices a platform.This day also reminds us that workers are not just a tale of the past but the architects of the future. As we speak of the environment, sustainable development, and social justice, workers are at the heart of that change. Those who grow crops in fields, operate machines in factories, or clean our streets — they are the axis keeping our planet and society alive.


# Taiwan: Advancing health equity

Taiwan, with its world-leading National Health Insurance system and pioneering digital health innovations, stands as a model for equitable, accessible healthcare. Yet, it remains excluded from the WHO due to political barrierHealth is a fundamental human right and a universal value. Improved health results in greater well-being for the people and has ramifications for the survival and development of a country and even the world.At the 77th World Health Assembly, members adopted the World Health Organisation's (WHO) Fourteenth General Programme of Work for 2025–2028. The programme includes such strategic objectives as improving health service coverage and bolstering financial protections to ensure universal health coverage.WHO has called on all countries to take action on these issues. As concerns universal health coverage, Taiwan launched the National Health Insurance (NHI) system in 1995. The scheme, which brought together already existing occupational insurance schemes, has reached its 30th year and now covers 99.9 per cent of the population.The NHI system provides equitable, accessible, and efficient healthcare to all people in Taiwan. It is also an important pillar and guarantor of Taiwan's social stability as well as people's health and safety. It has, moreover, become a global benchmark for achieving universal health coverage. In an annual survey carried out by Numbeo, Taiwan has been ranked first in the Health Care Index category for seven consecutive years.The NHI operates on a pay-as-you-go, self-sustaining model capable of addressing the financial challenges posed by an ageing population and rising healthcare costs. By reforming premium rates and adding additional funding sources, such as the tobacco health




and welfare surcharge, the system is on a sound, sustainable footing.To promote the health of our people, President Lai Ching-te articulated a vision of a healthy Taiwan in 2024. This aims to ensure that people are healthy, the nation is strong, and the world is ready to embrace Taiwan. Remaining focused on people, families, and communities, we are expanding health promotion operations and preventive healthcare. Moreover, we are implementing a family physician plan, offering comprehensive care to patients with chronic diseases, and utilising telemedicine to improve healthcare accessibility in rural areas. By promoting integrated long-term care, palliative care, and ageing in place, we ensure holistic, lifelong, and dignified care for all people, realising health equity. In 2021, WHO released the Global Strategy on Digital Health for 2020–2025.Under this plan, the global health body is seeking the development and adoption of person-centric digital health solutions to prevent, detect, and respond to infectious diseases. It also oversees the development of infrastructure and applications to use health data to promote health and well-being. Taiwan continues to utilise its prowess in information and communications technology to build effective, high-ROI health systems and services.The NHI cloud facilitates the more efficient exchange of medical records, while the adoption of international standards such as Fast Healthcare Intero perability Resources enhances international medical data sharing. Additionally, the incorporation of AI-assisted technologies is advancing the development of smart healthcare.The introduction of a virtual health insurance card and the My Health Bank app, which enables real-time management of personal health data, empowers people to make health-enabling choices. In 2008, Taiwan introduced the Health Technology Assessment to facilitate evidence — based policymaking. It also accelerated the inclusion of new treatments under the NHI system. For example, in 2023, gene and cell therapies were covered for the first time, marking a new era for precision medicine and offering patients enhanced treatment options. Taiwan also continues to leverage innovative technologies to improve the working environment for the medical workforce and to bolster the overall quality of medical service.What's more, despite facing political challenges, Taiwan has continuously participated in international health affairs and has been dedicated to supporting the global health system. During the COVID-19 pandemic, Taiwan played a crucial role in sharing supplies, strategies, and experiences, and proved to be a reliable partner of countries worldwide. Separately, Taiwan's success story in implementing universal health coverage offers valuable lessons for countries worldwide. As we continue to share our experiences in universal coverage, financial management, and digital health, we hope to facilitate other nations in reaching WHO's goal of universal health coverage.In this rapidly changing era, health challenges transcend borders, and global cooperation has become essential to addressing various health crises. However, Taiwan has been prevented from participating in WHO — the foremost global health cooperation body — due to China's continued distortion of United Nations General Assembly Resolution 2758 and World Health Assembly Resolution 25.1. Neither of these resolutions mentions Taiwan or declares that Taiwan is part of the People's Republic of China.Therefore, these resolutions have no power to confer upon the PRC any right to represent Taiwan in WHO. In light of this, and to uphold the core UN values of inclusiveness and universality, we urge WHO and all relevant parties to recognise Taiwan's considerable contributions to global public health and the human right to health.WHO must adopt a more open-minded approach and demonstrate flexibility, adhering to the principles of professionalism and inclusivity. Taiwan should be included, as a matter of pragmatism, in the World Health Assembly and all WHO meetings, activities, and mechanisms, particularly those concerned with the WHO pandemic agreement.Taiwan earnestly hopes to work with the international community to create a future of borderless healthcare that realises the fundamental human right to health stipulated in the WHO Constitution and the vision of leaving no one behind espoused in the United Nations Sustainable Development Goals.







# ఏం తింటావ్ భయ్యా.. మియా భాయ్ ఫిట్‌నెస్ రహస్యం ఇదే..!



ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీని 2-2తో టీమిండియా డ్రా చేసింది. ఈ సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన ఆటగాళ్లలో ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ ఒకడు. మహ్మద్ సిరాజ్ వరుసగా 5 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నాడు. చివరి మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. సాధారణంగా ఫాస్ట్ బౌలర్లకు ఫిట్‌నెస్ అనేది ఒక పెద్ద సవాలు. ఈ నేపథ్యంలో సిరాజ్ వరుసగా ఇన్ని మ్యాచ్‌లు ఆడడం అందరినీ ఆశ్చర్యపరిచింది. సిరాజ్ ఫిట్‌నెస్ రహస్యం ఏమిటో తెలుసుకోవాలని అభిమానులు, క్రికెట్ నిపుణులు ఆసక్తి చూపిస్తున్నారు. దీనిపై సిరాజ్ సోదరుడు ఇస్మాయిల్ వివరాలు వెల్లడించారు. కెన్నింగ్‌టన్ ఓవల్ టెస్ట్ మ్యాచ్ గెలిచిన తర్వాత మహ్మద్ సిరాజ్ సోదరుడు ఇస్మాయిల్ మాట్లాడుతూ, "సిరాజ్ జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటాడు. తన ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటాడు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు కూడా బిర్యానీని తక్కువగా తింటాడు" అని తెలిపారు. ఈ కఠినమైన డైట్ ప్లాన్, క్రమశిక్షణే సిరాజ్ అద్భుతమైన ఫిట్‌నెస్‌కు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇస్మాయిల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిరాజ్ చిన్ననాటి గురించి ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. సిరాజ్‌కు చిన్ననాటి నుంచే పట్టుదల, ఆత్మవిశ్వాసం చాలా ఎక్కువ. అతను 2015 వరకు లెదర్ బాల్‌తో క్రికెట్ ఆడలేదు. టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడుతున్నప్పుడు కూడా ఓటమిని అంగీకరించేవాడు కాదు. సిరాజ్ తన ప్రేరణ కోసం ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రోనాల్డోను ఆదర్శంగా తీసుకుంటాడు. ఇంట్లో 'బిలీవ్' అనే పోస్టర్ కూడా ఉంది. ఇది రొనాల్డో పట్టుదలను సూచిస్తుంది. కెరీర్ ప్రారంభంలో ముఖ్యంగా 2018 ఐపీఎల్‌లో సిరాజ్ ప్రదర్శన అంత బాగా లేనప్పుడు, విరాట్ కోహ్లీ అతనికి చాలా మద్దతుగా నిలిచాడు. కోహ్లీ ప్రోత్సాహం సిరాజ్ ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. భారత్ విజయం, సిరాజ్ ప్రదర్శన తమ కుటుంబానికి రెండింతల ఆనందాన్ని ఇచ్చాయని ఇస్మాయిల్ తెలిపారు. ఈ వివరాలు సిరాజ్ కేవలం శారీరక ఫిట్‌నెస్‌తోనే కాకుండా, మానసికంగా కూడా ఎంత దృఢంగా ఉన్నాడో తెలియజేస్తున్నాయి.

# ఇంగ్లండ్‌పై విజయం.. డబ్ల్యూటీసీలో టీమిండియా ప్లేస్ ఏంటంటే..?

ఇంగ్లండ్ పర్యటనను విజయంతో ముగించిన టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేసుకుంది. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన పోరులో పడిలేచిన టీమిండియా 6 పరుగుల తేడాతో గెలుపొందింది. హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 374 పరుగుల లక్ష్యఛేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్ కాగా.. ఇంగ్లండ్ 247 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు సాధించింది. ఈ గెలుపుతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2027 పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా మూడో స్థానానికి ఎగబాకింది. భారత్, ఇంగ్లండ్ ఐదు టెస్ట్‌ల సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2025-27 ఎడిషన్ ప్రారంభమైంది. ఐదు మ్యాచ్‌ల్లో రెండు గెలిచి, ఓ మ్యాచ్‌ను డ్రా చేసుకున్న భారత్ 28 పాయింట్స్, 46.67 విన్నింగ్ పర్సంటేజితో మూడో స్థానంలో నిలిచింది. మరోవైపు ఇంగ్లండ్ కూడా 5 మ్యాచ్‌ల్లో 2 గెలిచి ఒకటి డ్రా చేసుకున్నా.. స్లో ఓవర్ రేట్ కారణంగా ఆ జట్టు ఖాతాలో నుంచి ఐసీసీ రెండు పాయింట్స్ కోత విధించింది. దాంతో ఇంగ్లండ్ నాలుగో స్థానానికి పరిమితమైంది. ప్రస్తుతం ఇంగ్లండ్ 26 పాయింట్స్ 43.33 విన్నింగ్ పర్సంటేజితో ఉంది. వెస్టిండీస్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన ఆసీస్ 100 విన్నింగ్ పర్సంటేజితో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. శ్రీలంక 2 టెస్ట్‌ల్లో ఒక మ్యాచ్ గెలిచి మరొకటి ఓడి 66.67 పర్సంటేజితో రెండో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్ రెండు మ్యాచ్‌ల్లో ఒకటి గెలిచి ఐదో స్థానంలో ఉండగా... ఖతా తెరవని వెస్టిండీస్ ఆరో స్థానంలో ఉంది. ఈ సైకిల్ పూర్తయ్యేలోపు అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు వచ్చే ఏడాది జూన్‌లో ఇంగ్లండ్ వేదికగా ఫైనల్ మ్యాచ్ ఆడుతాయి. తొలి రెండు ఎడిషన్స్‌లో ఫైనల్ చేరిన భారత్ తృటిలో టైటిల్ చేజార్చుకుంది. తొలి ఎడిషన్‌లో న్యూజిలాండ్, రెండో ఎడిషన్‌లో ఆస్ట్రేలియా విజేతగా నిలిచాడు. ఈ ఏడాది జూన్‌లో జరిగిన మూడో ఎడిషన్ డబ్ల్యూటీసీ ఫైనల్లో సౌతాఫ్రికా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో ఆసీస్‌ను ఓడించి సౌతాఫ్రికా చిరస్మరణీయ విజయాన్నందుకుంది.

# శివ కార్తికేయన్ రూటే సపరేటు..!



'అమరన్' సినిమాతో గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న హీరో శివ కార్తికేయన్. వీడియో జాకీ, డబ్బింగ్ ఆర్టిస్ట్ నుంచి కోలీవుడ్ స్టార్ హీరో స్థాయికి చేరుకున్న శివ కార్తికేయన్ ఈ మధ్య కాలంలో పాన్ ఇండియా సినిమాలకు మోస్ట్ వాంటెడ్ హీరోగా పేరు దక్కించుకున్నాడు. రజనీకాంత్ హీరోగా నటించిన కూలీ సినిమాలో శివ కార్తికేయన్ చిన్న పాత్రలో కనిపించబోతున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఆ పాత్ర ఏంటి, ఆ విశేషాలు ఏంటి అనేది ఇప్పటి వరకు క్లారిటీ ఇవ్వలేదు. మరో వైపు శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న మదరాశి, పరాశక్తి సినిమాలు ప్రేక్షకుల్లో ముఖ్యంగా అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. రెండు సినిమాలు విభిన్నమైన జోనర్‌లో రూపొందడంతో రెండు సినిమాలకు అదే స్థాయిలో క్రేజ్ ఉంది. పరాశక్తి సినిమా షూటింగ్ చివరి దశకు వచ్చిందని, ఆ సినిమాతో శివ కార్తికేయన్ నట విశ్వరూపం చూడబోతున్నారు అంటూ కోలీవుడ్ వర్గాల వారు ముఖ్యంగా చిత్ర యూనిట్ సభ్యులు బలంగా చెబుతున్నారు. ఆకట్టుకునే స్క్రిప్ట్‌తో పాటు, శివ కార్తికేయన్ నుంచి ప్రేక్షకులు ఏది ఆశిస్తున్నారో దాన్నే ఈ సినిమాలో దర్శకురాలు సుధా కొంగర చూపించబోతున్నారు. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్ సినిమాపై అంచనాలు పెంచేసిన విషయం తెల్సిందే. తాజాగా శివ కార్తికేయన్ ఒక జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో యంగ్ హీరోలు ఆసక్తి చూపిస్తున్న సీక్వెల్స్, ఫ్రాంచైజీ సినిమాల పట్ల శివ కార్తికేయన్ తన నిర్ణయాన్ని క్లీయర్ కట్‌గా చెప్పి అందరిని సర్‌ప్రైజ్ చేశాడు. శివ కార్తికేయన్ మాట్లాడుతూ... తాను సీక్వెల్స్‌కి వ్యతిరేకం అన్నట్లుగా చెప్పుకొచ్చాడు. ఏ సినిమాకు సీక్వెల్ చేసే ఆలోచన లేదు. సీక్వెల్ ను చేసి విఫలం అయితే ఒరిజినల్ సినిమా స్థాయి తగ్గుతుంది. అప్పటి వరకు ఒరిజినల్ సినిమాలకు ఉన్న ఖ్యాతి తగ్గుతుంది. అందుకే ఒరిజినల్ సినిమాల స్థాయిని తగ్గించడం, వాటి గౌరవంను దెబ్బ తీయడం నాకు ఇష్టం లేదు. అందుకే ఎప్పుడూ సీక్వెల్ చేసే యోచన చేయడం లేదని శివ కార్తికేయన్ చెప్పుకొచ్చాడు. ఒరిజినల్ కథలు ఎన్నో ఉన్నాయి. వాటిని చేయడం మంచిదని, గొప్ప సినిమాలను రీమేక్ చేయడం, సీక్వెల్ చేయడం అనేది చాలా పెద్ద రిస్క్ అని, ఆ రిస్క్‌ను తాను ఎదుర్కోలేను అని శివ కార్తికేయన్ అన్నాడు. ఒకవేళ సీక్వెల్ అనేది ఖచ్చితంగా చేయాల్సి వేస్తే అప్పుడు మావీరన్ 2 చేస్తాను అన్నాడు. ఆ సినిమా తన హృదయంలో ప్రత్యేకమైన స్థానంను కలిగి ఉందని చెప్పుకొచ్చాడు. అయితే గొప్ప స్క్రిప్ట్ వస్తేనే ఆ సీక్వెల్‌ను చేసేందుకు ఒప్పుకుంటాను అన్నాడు. ఎప్పుడైతే ఒరిజినల్ సినిమా ప్రతిష్ట దెబ్బ తినదు అనిపిస్తుందో అప్పుడే నేను ఏదైనా సినిమాకు సంబంధించిన సీక్వెల్‌ను లేదా ఫ్రాంచైజీలో నటించేందుకు ఒప్పుకుంటాను అన్నాడు. అయితే ఇప్పటి వరకు నా వద్దకు అలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లు ఏమీ రాలేదు అన్నట్లుగా శివ కార్తికేయన్ చెప్పుకొచ్చాడు. ఎంతో మంది హీరోలు హిట్ సినిమాలకు సీక్వెల్స్ చేస్తే పబ్లిసిటీ దక్కి మంచి విజయం సొంతం అవుతుందని అనుకుంటూ ఉంటే, శివ కార్తికేయన్ మాత్రం ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో చాలా మంది ఆయన రూటే సపరేటు అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు.

# విశ్వంభరలో ఓ అందమైన చందమామ.. స్పెషల్ లుక్!




టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వస్తున్న విజువల్ వండర్ విశ్వంభర సినిమా పట్ల అభిమానుల్లో, సినీ వర్గాల్లో భారీ ఆసక్తి నెలకొంది. సోషియో ఫాంటసీ జోనర్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ని యంగ్ డైరెక్టర్ వశిష్ట తెరకెక్కిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. మెగాస్టార్ సరసన త్రిష ప్రధాన కథానాయికగా కనిపించనుండగా, కన్నడ బ్యూటీ ఆశికా రంగనాథ్, కునాల్ కపూర్, ఇతరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పుడు చిత్ర బృందం ఆశికా రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌లో ఆశికా రంగనాథ్ సంప్రదాయ దుస్తుల్లో, చందమామ లాంటి మెరుపుతో అందంగా కనిపించారు. నెక్లెస్ చేతికి గాజులు, నుదుటి బొట్టు.. మొత్తం లుక్ ఆకర్షణీయంగా, కలర్‌ఫుల్‌గా ఉండటంతో ఈ క్యారెక్టర్‌పై ఇంట్రెస్ట్ పెరిగింది. ఆమె గ్లామర్ యాంగిల్‌ని హైలైట్ చేస్తూ రూపొందించిన పోస్టర్‌కు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. మెగా ఫ్యాన్స్ తో పాటు సాధారణ ఆడియన్స్ కూడా ఆశికా కొత్త లుక్‌పై పాజిటివ్ కామెంట్లు చేస్తున్నారు. విశ్వంభర మూవీలో ఆశికా రంగనాథ్ కీలక పాత్రలో నటించబోతున్నారు. త్రిషతో పాటు చిరు సరసన మరో గ్లామరస్ ఫేస్‌గా ఆమె స్థానం సంపాదించుకుంది. కన్నడలో స్టార్ ఇమేజ్ ఉన్న ఆశికా, తెలుగులో విశ్వంభరతో మరింతగా క్రేజ్ సంపాదించుకునే అవకాశం ఉంది. తాజాగా విడుదలైన పోస్టర్ ఆధారంగా ఆమె పాత్ర సినిమాకు ఓ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి, త్రిష, ఆశికా రంగనాథ్ మధ్య సీన్స్ సినిమా హైలైట్ కానున్నాయని టాక్. ఇక ఈ సినిమాలో చిరంజీవికి నాలుగేళ్ల కొడుకు ఉంటాడన్న సమాచారం ఇప్పటికే బయటకు వచ్చింది. సినిమాలోని కథ, కాన్సెప్ట్ గురించి దర్శకుడు వశిష్ట ఇటీవల క్లారిటీ ఇచ్చారు. పంచభూతాలతో ఐదు లోకాల కాన్సెప్ట్‌తో సినిమా నడవనుందని, వీఎఫ్ఎక్స్ పరంగా టాలీవుడ్‌లోనే కాకుండా ఇండియన్ సినిమాల్లోనూ కొత్త ట్రెండ్ సెట్ చేయబోతుందని వెల్లడించారు. ఈ సినిమాలో, ఉడుత, రెక్కల గుర్రం వంటి క్యారెక్టర్స్‌కు కూడా స్పెషల్ ఇంపోర్టెన్స్ ఉందని టాక్. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన వీఎఫ్ఎక్స్ పనులు తుదిదశలో ఉన్నాయి. ప్రమోషన్స్ కూడా మళ్లీ స్టార్ట్ చేశారు. అక్టోబర్‌లో ట్రైలర్ విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు ఆసక్తికరమైన పోస్టర్లతో విశ్వంభర మూవీ క్రేజ్‌ను పెంచుతూ పోతున్నారు. తాజాగా విడుదలైన ఆశికా రంగనాథ్ పోస్టర్ మూవీపై అంచనాలను మరింతగా పెంచింది. సినిమా రిలీజ్‌కు ఇంకా కొంత టైం ఉన్నప్పటికీ, ఇలాంటి ప్రోమోషనల్ అప్‌డేట్స్ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేస్తాయని చెప్పవచ్చు.

# మృణాల్ రుసరుసలు ఎందుకంటే..?

బాలీవుడ్ సీరియల్స్ లో టాలెంట్ చూపించి అక్కడ నుంచి సిల్వర్ స్క్రీన్ ప్రమోట్ అయ్యింది మృణాల్ ఠాకూర్. హిందీలో సినిమాలు చేస్తూ ఒక మోస్తారు కెరీర్ కొనసాగిస్తున్న అమ్మడికి తెలుగు నుంచి సీతారామం ఆఫర్ రావడం అది ఆమె చేయడం ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడం అంతా అలా జరిగింది. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన సీతారామం సినిమాలో మృణాల్ ఠాకూర్



సీతామహాలక్ష్మి పాత్రలో అదరగొట్టేసింది. తెలుగులో ఎంట్రీ ఇవ్వడమే ఒక సూపర్ హిట్ పడటంతో అమ్మడు సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న చేసింది మృణాల్ ఠాకూర్. ఆ సినిమా కూడా సక్సెస్ అయ్యింది. ఇక థర్డ్ మూవీగా విజయ్ దేవరకొండతో ఫ్యామిలీ స్టార్ చేసింది మృణాల్. ఆ ఒక్క సినిమా అమ్మడికి కాస్త షాక్ ఇచ్చింది. ప్రెజెంట్ అడివి శేష్ తో డెకాయిట్ మూవీ చేస్తుంది మృణాల్ ఠాకూర్. ఆ సినిమాతో పాటు హిందీలో కూడా వరుస ప్రాజెక్ట్ లు చేస్తుంది. రీసెంట్ గా అజయ్ దేవగన్ తో మృణాల్ ఠాకూర్ నటించిన సినిమా సన్ ఆఫ్ సర్ధార్ 2. ఈ సినిమా లాస్ట్ వీక్ రిలీజైంది. సినిమాకు ఆశించిన రేంజ్ లో పాజిటివ్ టాక్ రాలేదు. ఐతే సన్ ఆఫ్ సర్ధార్ 2 సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఆఫ్టర్ రిలీజ్ మృణాల్ సోషల్ మీడియా ఫాలోవర్స్ తో చిట్ చాట్ చేసింది. ఈ చాట్ లో భాగంగా మృణాల్ ఒక వ్యక్తి మీ సినిమాకు వచ్చిన రివ్యూస్ చూసి సినిమా వెళ్దామనుకున్న వాడినే ఆగిపోయా అన్న కామెంట్ కనబడింది. దానికి మృణాల్ ఆన్సర్ ఇస్తూ సినిమాను రివ్యూస్ మిస్ లీడ్ చేస్తాయని అన్నది. సినిమా ఎలా ఉంది అన్నది ఆడియన్స్ రివ్యూస్ చదివి కాదు చూసి డిసైడ్ చేయాలని అన్నది మృణాల్ ఠాకూర్. సినిమా సూపర్ హిట్ అయితే రివ్యూస్ కూడా సినిమాను బాగానే ఎంకరేజ్ చేస్తారని అంటారు. ఒకవేళ సినిమా ఫ్లాప్ అయితే మాత్రం ఆ సినిమా మీద రివ్యూస్ ఎఫెక్ట్ పడిందని అంటారు. ఈమధ్య కొన్ని సినిమాలు అసలు రివ్యూస్ పట్టించుకోకుండా హిట్ అయినవి ఉన్నాయి.. కేవలం మౌత్ టాక్ తో సూపర్ హిట్ అవుతున్న ప్రాజెక్ట్ లు ఉన్నాయి. సో సినిమా రిజల్ట్ కాస్త తేడా ఉండగానే రివ్యూస్ మిస్ లీడ్ చేస్తున్నాయి. నెగిటివ్ రివ్యూస్ వల్లే సినిమాలు ఆడట్లేదని చెప్పడం ఏమాత్రం కరెక్ట్ కాదు. మృణాల్ ఠాకూర్ సన్ ఆఫ్ సర్ధార్ 2 సినిమా చాలా పర్సనల్ గా తీసుకున్నట్టు ఉంది. అందుకే ఆ సినిమా నెగిటివ్ రివ్యూస్ పై ఆమె రుస రుసలాడుతున్నారు.

# ఆకస్మిక ప్రకటన దేనికోసం?

అయితే ఫెడరేషన్ డిమాండ్ కు తలొంచేది లేదని ప్రకటిస్తూ.. ఫిలింఛాంబర్ తాజాగా ఒక నోట్ ని రిలీజ్ చేయగా అది ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. నోట్ ప్రకారం.. లేబర్ యూనియన్ చట్టాల ప్రకారం.. నిర్మాతలకు తమ పని వారిని స్వేచ్ఛగా నియమించుకునే హక్కు ఉందని నోట్ లో రాసారు. నైపుణ్యం ఉన్నవారు అసోసియేషన్లలో లేకపోయినా తాము పని కల్పిస్తామని, ఇలాంటి ప్రతిభావంతులు ఇరు తెలుగు రాష్ట్రాల్లో చాలా మంది ఉన్నారని అకస్మాత్తుగా ప్రకటించడం చర్చనీయాంశమైంది. కార్మిక సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారికి మాత్రమే పని కల్పించాలనే రూలేమీ లేదని కూడా ఛాంబర్ రిలీజ్ చేసిన నోట్ పేర్కొంది. అంతేకాదు, ముంబై సహా ఇతర మెట్రో నగరాల్లో తీరుగా హైదరాబాద్ మెట్రోలో అధిక జీవన వ్యయం అవ్వదని కూడా ఫిలింఛాంబర్ నోట్ డిక్లేర్ చేసింది. కార్మికులకు ఇప్పటికే జీవించడానికి సరిపడే వేతనాలను తెలుగు నిర్మాతలు చెల్లిస్తున్నారని ఈ నోట్ లో పేర్కొనడం గమనార్హం. తెలుగు రాష్ట్రాల్లో బోలెడంత ప్రతిభ ఉంది. సరియైన ప్రతిభావంతులకు అవకాశం కల్పించేందుకు ఫిలింఛాంబర్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని కూడా ఎన్నడూ లేని విధంగా ప్రకటించడం సరికొత్త చర్చకు తెర తీసింది. అలాగే ఆర్టిస్టులు, సాంకేతిక నిపుణులు, రకరకాల వాటా దారులు ఉండే వారందరి గొంతుకను ఛాంబర్ వినిపిస్తోందని కూడా వెల్లడించారు. అయితే ఫిలింఛాంబర్ తీసుకున్న నిర్ణయానికి మద్దతు పలుకుతూ టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ, ఐదు దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన వైజయంతి మూవీస్ నిర్మాణ సంస్థ తాజాగా ఎక్స్ ఖాతాలో ఒక సందేశాన్ని రాసింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM